Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 111 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 27-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## ప్రజల మాటే మా పాలనకు బాట : సీఎం రేవంత్



**హైదరాబాద్ :** ప్రజల మాటే మా పాలనకు బాట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించామని, దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చామని, మహిళలను కోటీశ్వరులను చేయడమే అజెండాగా పెట్టుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని హెచ్ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రజలు తమ ప్రభుత్వంపై చాలా ఆశలు పెట్టుకున్నారని, సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకెళుతుందని సీఎం చెప్పారు.దేశంలో అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రైతులకు సుమారు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ గుర్తుచేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు.

(నిరుద్యోగులకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సీఎం రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్‌లో ప్రస్తావించారు. దక్షిణ కొరియా, దావోస్‌లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించామని, రాజీవ్ యువ వికాసం కార్యక్రమంతో యువతకు ఉపాధి కల్పించబోతున్నామని

మిగతా 2లో

## భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తత...

- 13వ శతాబ్దం నాటి కవితతో సయోధ్యకు ముందుకొచ్చిన ఇరాన్ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు
- ఇరాన్ మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటనబీ శతాబ్దాల సంబంధాల ప్రస్తావన
- సౌదీ అరేబియా కూడా జోక్యంబీ ఇరు దేశాల విదేశాంగ మంత్రులతో చర్చలు ప్రాంతీయంగా పెరుగుతున్న ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాలు

2



- జోన్ల వారీగా రూట్ మ్యాప్
- ఎల్కతుర్తిలో విస్తృత ఏర్పాట్లు
- భారీ ఎత్తున జన సమీకరణ
- ఉమ్మడి జిల్లాల వారీగా జోన్లు
- పార్కింగ్ కోసం ఐదు జోన్లు
- ట్రాఫిక్ సమస్య లేకుండా జాగ్రత్తలు
- పెద్దఎత్తున పోలీసు బందోబస్తు
- సభ ఏర్పాట్లు పరిశీలించిన సీపీ

# బీఆర్ఎస్ సభకు సర్వం సిద్ధం



హనుమకొండ : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఇవాళ (ఏప్రిల్ 27)న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సర్వం సిద్ధమైంది. లక్షలాదిమంది తరలిరానున్నందున ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఎల్కతుర్తిలోని 1200 ఎకరాల విశాల ప్రాంగణంలో సభ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. వాహనాల కోసం మరో వెయ్యి ఎకరాలలో పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. శనివారం మిగిలిన చిన్నాచితక పనులను పూర్తి చేశారు. సభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చే వారికోసం ప్రత్యేకంగా రూట్ మ్యాప్ ఖరారు చేశారు. నిర్దేశిత పార్కింగ్ స్థలాలలోనే ఉమ్మడి జిల్లాల వారీగా వాహనాలను పార్కింగ్ చేసే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

సభ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భారీగా పోలీసులు విధులు నిర్వహించనున్నారు. అవసరమైన చోట్ల బీఆర్ఎస్‌కు చెందిన వాలంటీర్లు కూడా ట్రాఫిక్ సమస్య లేకుండా చూసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృతంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

ఈ మేరకు ఇప్పటికీ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సభా స్థలంతో పాటు పార్కింగ్ రూటు మాప్ తదితర వాటిని స్వయంగా పరిశీలించారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. వేసవి తీవ్రత పెరిగినందున 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సభ కోసం ముందు జాగ్రత్తగా 200 జనరేటర్లను ప్రత్యేకంగా తెప్పించారు.

**బీఆర్ఎస్ చరిత్రలో మరో ఘట్టం**

తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ టీఆర్ఎస్ ఇటీవల బీఆర్ఎస్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ 25 ఏండ్లు తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల కోసమే పని చేసిన పార్టీగా ఆ పార్టీ నేతలు భావిస్తుంటారు. మరో 25 ఏండ్ల కోసం మార్గనిర్దేశం చేసేందుకు సభ పెడుతున్నామని చెబుతున్నారు. చరిత్రలో ఎల్కతుర్తి సభ మరో ఘట్టంగా నిలిచిపోతుందని భావిస్తున్నారు.

తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసింది. ఈ క్రమంలో 14 ఏండ్ల పాటు తెలంగాణ కోసం కొట్లాడారు. 10 ఏండ్ల పాటు తెలంగాణలో అధికారం చెలాయించారు. ప్రస్తుతం ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారు. జిల్లాల వారీగా పార్కింగ్‌కు ఐదు జోన్లు పార్కింగ్‌కు సంబంధించి జోన్ల వారీగా రూట్ మ్యాప్ వివరాలు ఇలా ఉన్నాయి.

**జోన్ 1:** వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, పరకాల, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, పాలకుర్తి, ములుగు, పినపాక, భద్రాచలం, అశ్వారావు పేట, కొత్తగూడెం, ఇల్లందు

రూట్ - మల్లంపల్లి - గుండెప్పాడ్ - వంగహపాడ్ - యూ టర్న్ NH 163 హాసన్ పర్తి -ఎల్కతుర్తి

మిగతా 2లో

## దేనికైనా రెడీ.. చూసుకుందాం



- భారత్ దాడులు చేస్తే సమర్థంగా ఎదుర్కొంటాం
- ఏకపక్ష నిర్ణయాలు సరికాదు సమస్యను చర్చలతో పరిష్కరించుకోవాలి
- పహల్గామ్ దాడిపై తటస్థ దర్యాప్తునకు సిద్ధం
- పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్

2



## యువతకు ఉపాధి అవకాశాలవృద్ధికి ప్రభుత్వ కృషి

- యువజనులకు కని విని ఎరగని అవకాశాలకు ఇదే తరుణం
- 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ
- రిక్రూట్లకు 51 వేల పైచిలుకు నియామక పత్రాలు పంపిణీ

2లో

## పాతతరం ముగిసింది.. యువతరం రావాలి : రాహుల్ గాంధీ పిలుపు

- ప్రజల సమస్యలను లోతుగా ఆలకించడం చాలా ముఖ్యమని గ్రహింపు
- రాజకీయాల్లో 'ప్రేమ', 'ఆప్యాయత' వ్యక్తం చేయడం ప్రారంభించినట్లు వెల్లడి
- ఈ మార్పు ప్రజలతో తన అనుబంధాన్ని సులభతరం చేసిందని వ్యాఖ్య

2లో



## విదేశీ విద్యార్థులకు గుడ్ న్యూస్ - వీసా రద్దుకు బ్రేక్



**వాషింగ్టన్ :** వీసా రద్దు నిర్ణయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూ టర్న్ తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు విదేశీ విద్యార్థుల బహిష్కరణపై ట్రంప్ వెనక్కి తగ్గారు. తమ వీసాలు రద్దు చేయడంతో విదేశీ విద్యార్థులు అక్కడి న్యాయస్థానాలను ఆశ్రయించారు. దీంతో, విద్యార్థులకు అనుకూలంగా తీర్పులు రావడంతో ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు ఊరట లభించింది. అయితే, అమెరికాలో

మిగతా 2లో

## మేధా పాట్కర్ అరెస్టు



**హైదరాబాద్ :** 24 ఏళ్ల నాటి పరువునష్టం కేసులో ప్రొబేషన్ బాండ్లు సమర్పించనందుకు సామాజిక కార్యకర్త మేధా పాట్కర్‌పై ఒక కోర్టునాన్ బెయిలబుల్ వారంట్ (ఎన్‌బిడబ్లు)ను జారీ చేసిన రెండు రోజుల తరువాత శుక్రవారం ఆమెను ఢిల్లీలో అరెస్టు చేసినట్లు అధికారులు తెలియజేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆ కేసు దాఖలు చేశారు. ఒక పోలీస్ బృందం శుక్రవారం ఉదయం ఈశాన్య ఢిల్లీ నిజాముద్దీన్ ప్రాంతంలోని పాట్కర్ నివాసానికి వెళ్లి ఆమెను నిర్బంధంలోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. 'మేము ఎన్‌బిడబ్లును అమలు చేశాం. మేధా పాట్కర్‌ను అరెస్టు చేశాం' అని పోలీస్ డిప్యూటీ కమిషనర్ (ఈశాన్య) రవి కుమార్ సింగ్ చెప్పారు. ఆ నేరానికి అరెస్టు అవసరం లేదంటూ అదనపు సెషన్స్ జడ్జి (ఎఎస్‌జె)

మిగతా 2లో

# బీఆర్ఎస్ సభకు సర్వం సిద్ధం







**జోన్ 2:** ఉమ్మడి నల్గొండ, రంగ రెడ్డి, హైదరాబాద్ & మహబూబ్ నగర్ నియోజవర్గాలు,ఇల్లందు, వైరా, ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర.ఖమ్మం నుండి వచ్చే వారికి మమునూర్ – నాయుడు పెట్రోల్ పంపు – టయోటా షో రూమ్ – కడిపికొండ బ్రిడ్జి – మడికొండ - NH 163 బై పాస్ రోడ్డు టోల్ గేట్ దేవన్నపేట – మేడిపల్లి – అనంత సాగర్, ఇతరులకు కరుణపురం – NH 163 బై పాస్ టోల్ గేట్ – దేవన్నపేట – మేడిపల్లి – అనంత సాగర్ పార్కింగ్

**జోన్ 3:** జనగాం, స్టేషన్ ఘనపూర్ రూట్ – ధర్మసాగర్ – దేవనూర్ – దామెర – చింతలపల్లి పార్కింగ్

**జోన్ 4:** ఉమ్మడి కరీంనగర్ నియోజకవర్గాలు మరియు చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, పరకాల (కొంత భాగం) రూట్ – కరీంనగర్ – హుజుర్నగర్ – కోతులనడుమ – గ్రానైట్ రోడ్ పార్కింగ్

జోన్ 5: ఉమ్మడి మెదక్, నిజామాబాద్ నియోజకవర్గాలు మరియు నిర్మల్, అదిలాబాద్, ఖానాపూర్, బోథ్ రూట్ – సిద్దిపేట – ముల్కనూర్ – ఇందిరా నగర్ పార్కింగ్లు ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్భాస్కర్ చెప్పారు. ఇదిలా ఉండగా సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆ పార్టీ అధినేత కేసిఆర్ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి పర్యవేక్షించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే హరీష్‌రావు ఇతర పార్టీ నాయకులు సభ ఏర్పాట్లను ఇప్పటికే పరిశీలించారు. జన సమీకరణకు భారీ ఎత్తున ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్నారు. ఈ సభ విజయవంతంపై సభలో ప్రసంగాలపై ఆ పార్టీ నాయకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. మరోసారి తెలంగాణపై కేసీఆర్, బీఆర్ఎస్ ముద్ర బలంగా వేయాలని లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ఈ సభను నిర్వహిస్తున్నారు.

# భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తత...

**జమ్మూ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోర ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య దౌత్య, సైనిక ఉద్రికతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఇరాన్ ముందుకొచ్చింది. శతాబ్దాల నాటి నాగరిక సంబంధాలను గుర్తుచేస్తూ, టెహ్రాన్ ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించడానికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించింది. ఇదే సమయంలో సౌదీ అరేబియా కూడా పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.

ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్, పాకిస్థాన్‌లను ఇరాన్‌కు 'సోదర పొరుగు దేశాలు'గా అభివర్ణించారు. "భారత్, పాకిస్థాన్ ఇరాన్‌కు సోదర సమానమైన పొరుగు దేశాలు. శతాబ్దాల నాటి సాంస్కృతిక, నాగరిక సంబంధాలు ఇరు దేశాలతో మాకున్నాయి. ఇతర పొరుగు దేశాల మాదిరిగానే, ఈ రెండు దేశాలను కూడా మా ప్రాధాన్యతగా పరిగణిస్తాం. ఈ క్లిష్ట సమయంలో ఇస్లామాబాద్, న్యూఢిల్లీలతో మాకున్న సత్సంబంధాలను ఉపయోగించుకుని, మెరుగైన అవగాహన కల్పించడానికి టెహ్రాన్ సిద్ధంగా ఉంది" అని ఆయన తెలిపారు. ఈ ప్రకటనతో పాటు, 13వ శతాబ్దానికి చెందిన ప్రఖ్యాత ఇరానీ కవి సాది షిరాజీ రాసిన 'బనీ ఆదమ్' (ఆదమ్ కుమారులు) అనే ప్రసిద్ధ పర్షియన్ కవితలోని భాగాలను అరాఘ్చి ఉటంకించారు. "మానవులందరూ ఒకే మూలానికి చెందిన వారు, ఒకే సారం, ఆత్మతో సృష్టించబడ్డారు. ఒక సభ్యుడు బాధపడితే, మిగిలిన వారు అశాంతితో ఉంటారు" అనే అర్థం వచ్చే ఈ కవితను గతంలో 2009లో ఇరాన్ ప్రజలకు నూతన సంవత్సర సందేశంలో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా ప్రస్తావించారు.

ఇరాన్ మధ్యవర్తిత్వ ప్రతిపాదనకు సమాంతరంగా, సౌదీ అరేబియా కూడా ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నించింది. సౌదీ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం, ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్‌లతో వేర్వేరుగా ఫోన్‌లో సంభాషించారు. "సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్‌తో ఫోన్‌లో మాట్లాడాను. పహల్గామ్ ఉగ్రదాడి, దాని సరిహద్దు ఆవలి మూలాలపై చర్చించాం" అని జైశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# దేనికైనా రెడీ.. చూసుకుందాం

**ఇస్లామాబాద్ :** భారత్ నుంచి ఎటువంటి ప్రతిఘటన ఎదురైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ స్పష్టం చేశారు.. ఇదే సందర్బంగా పహల్గాం దాడి ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, శాంతికే తమ ప్రాధాన్యం" అని అన్నారు. కశ్మీర్ లో ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత తీరిగ్గా స్పందిస్తూ.. భారత్ తమపై నిందారోపణలు చేస్తోందని అన్నారు. పహల్గామ్ ఘటన విషాదకరమని అంటూనే భారత్ నుంచి ఎలాంటి ముప్పు వాటిల్లినా ఎదుర్కొనేందుకు పాక్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఈమేరకు ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను షెహబాజ్ తప్పుపట్టారు. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామని, పహల్గామ్ దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమని ప్రకటించారు. "పహల్గామ్ లో జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది అని షరీఫ్ తెలిపారు.

**ఎలాంటి ముప్పునైనా ఎదుర్కుంటాం..**

ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వదలబోమని, ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపైనా షెహబాజ్ స్పందించారు. పాకిస్థాన్ సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోమని, ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నామని చెప్పారు.

సింధూ జలాల ఒప్పందం నిలిపివేయడం వంటి చర్యలతో భారత్ యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు.

సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు షెహబాజ్ చెప్పారు. పహల్గామ్ దాడి తర్వాత తమపై నిందలు మోపుతున్నారని వ్యాఖ్యానించారు.

దీనికి ముగింపు పలకాలన్నారు. బాధ్యతాయుతమైన దేశంగా తమ పాత్రను పోషిస్తున్నట్లుగా చెప్పుకొచ్చారు.

# యువతకు ఉపాధి అవకాశాలవృద్ధికి ప్రభుత్వ కృషి

**న్యూఢిల్లీ :** ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల వృద్ధి కొనసాగేలా తన ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నదని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో రిక్రూట్లకు 51 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేసిన అనంతరం 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, యువజనులకు కనివిని ఎరగని అవకాశాల కల్పనకుఇదే తరుణమని అన్నారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) చెప్పిందని, ప్రతి రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని మోడీ తెలియజేశారు. ఆటోమొబైల్, పాదరక్షల పరిశ్రమల్లో ఉత్పత్తి, ఎగుమతి కొత్త రికార్డులు సృష్టించాయని, భారీ సంఖ్యలో ఉపాధి కల్పించాయని మోడీ వెల్లడించారు. తన ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, దేశీయ జల మార్గాల ద్వారా సరకుల రవాణా 2014లోని 18 మిలియన్ టన్నుల నుంచి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని, జాతీయ జలమార్గాలు ఐదు నుంచి పదికి, వాటి నిడివి 2700 కిమీ నుంచి 5000 కిమీకి చేరుకున్నాయని తెలియజేశారు. వృద్ధి సమ్మిళితం కావడమే భారీ హైలైట్ అని, మహిళల భాగస్వామ్యం ప్రతి రంగంలో పెరిగిందని ప్రధాని చెప్పారు. ఈ ఏడాది యుపిఎస్‌సి పరీక్షలో ఐదుగురు అగ్రశ్రేణి అభ్యర్థుల్లో ముగ్గురు మహిళలని, 90 లక్షల స్వయంసహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జిలు)లో పది కోట్ల మందికి పైగా మహిళలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. భారత మహిళా శక్తి అధికార యంత్రాంగం నుంచి రోదసి, వైజ్ఞానిక రంగాలలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, గ్రామీణ మహిళల సాధికారతపై కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తోందని ఆయన చెప్పారు. ఈ దశాబ్దంలో టెక్నాలజీ, డేటా, ఆవిష్కరణల రంగాల్లో భారత వృద్ధికి యువత దోహదంచేసిందని, రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో దేశం అగ్రగామిగా ఉందని మోడీ తెలియజేశారు. దేశ నిర్మాణానికి యువత చురుకుగా తోడ్పడుతుండగా దేశం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్నదని, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. దేశంలోని యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు వృద్ధి చెందేందుకు తన ప్రభుత్వం ప్రతి ఒక్క చర్యా తీసుకుంటున్నదని మోడీ చెప్పారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, అవి యువతకు కొత్త అవకాశాలు సృష్టిస్తున్నాయని, వారి ప్రతిభ ప్రదర్శనకు బహిరంగ వేదిక అవుతున్నాయని తెలిపారు.

# పాతతరం ముగిసింది.. యువతరం రావాలి : రాహుల్ గాంధీ పిలుపు

పాతతరం రాజకీయం అంతరించిపోయింది.ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి.. యువత రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ఇవాళ హైదరాబాద్ లోని నోవాటెల్ లో జరుగుతున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న రాహుల్ గాంధీ దేశ రాజకీయాలు, ప్రజాస్వామ్యం, దేశం, ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీకున్న ప్రేమ, ప్రజలకు ఏం చేయాలని పార్టీ అనుకుంటుందో వివరించారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య రాజకీయాల్లో చాలా మార్పులొచ్చాయి.

గడిచిన పదేళ్లలో దేశంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు.. ప్రభుత్వ పాలసీలపై లోతుగా చర్చించాల్సి ఉందన్నారు. చట్టసభల్లో విపక్షాలకు మాట్లాడే అవకాశం కూడా రావడం లేదన్నారు. విపక్షాలు తమ గొంతు వినిపించేందుకు కొత్త వేదికలు వెతుక్కోవాల్సి వస్తుందన్నారు రాహుల్ గాంధీ. పాతతరం రాజకీయం అంతరించి పోయింది. ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి. రాజకీయాల్లోకి కొత్త తరం(యువత ) రావాల్సిన అవసరం ఉందన్నారు రాహుల్ గాంధీ.

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర మొదట్లో నాతో కొద్ది మంది మాత్రమే ఉన్నారు.. రోజులు గడుస్తున్న కొద్దీ నాతో వేలాది మంది నడిచారన్నారు. ప్రజలతో కమ్యూనికేట్ అయ్యేందుకు ప్రయత్నించాను సక్సెస్ అయ్యాను అన్నారు. మేం దేశ ప్రజలకు ప్రేమను పంచేందుకు పాదయాత్రను మొదలు పెట్టాం.. "విద్వేశాల బజారులో ప్రేమ దుకాణం తెరిచామన్నారు" రాహుల్ గాంధీ. దేశంలో మహిళలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు.. ఇప్పుడు సమస్యల పరిష్కారానికి ప్రజలే మార్గం చూపిస్తున్నారని రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయాలు కూడా ప్రజల ఇష్టానుసారంగానే ఉండాలన్నారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల తాను చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా నేర్చుకున్న కీలక పాఠాలను పంచుకున్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల మాటలు వినడం కంటే మాట్లాడటానికే ప్రాధాన్యత ఇచ్చానని, కానీ యాత్ర సమయంలో అసలైన 'వినడం' అంటే ఏమిటో నేర్చుకున్నానని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యాత్రలో ప్రజలతో మమేకమైనప్పుడు, వారి సమస్యలను, భావాలను లోతుగా అర్థం చేసుకునే ప్రయత్నం చేశానని తెలిపారు.

యాత్ర ప్రారంభంలో తన మనసులో సంభాషణలు కొనసాగుతూ ఉండేవని, కానీ క్రమేణా పూర్తిగా నిశ్శబ్దంగా మారి ఎదుటివారు చెప్పేది మాత్రమే వినడం అలవాటైందని రాహుల్ వివరించారు. ఈ క్రమంలో ఒక మహిళ తనను కలిసి, తన భర్త తనను కొడుతున్నాడని, ఆ విషయం తాను తెలుసుకోవాలన్నదే ఆమె ఉద్దేశమని చెప్పిన సంఘటనను గుర్తు చేసుకున్నారు. ఆమె బాధను విన్న తర్వాత, ఆమెలో భయం పోయి ప్రశాంతత కనిపించిందని, కేవలం వినడం ద్వారానే ఎంతో మార్పు తీసుకురావచ్చని గ్రహించానని అన్నారు. ప్రజలు చెప్పేది వినడం అనేది ఎంతో ముఖ్యమని, తాము తీసుకోగల చర్యల కన్నా ఇది శక్తివంతమైనదని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

ప్రతిపక్షాలు ప్రజల మాటలను వినడానికి సిద్ధంగా లేవని, వారికి అన్ని సమాధానాలు ముందే తెలుసని భావిస్తారని రాహుల్ విమర్శించారు. ఆధునిక కమ్యూనికేషన్ సాధనాలు ఎన్ని ఉన్నా, రాజకీయ నాయకులుగా ప్రజల గొంతును లోతుగా వినడంలో విఫలమవుతున్నామని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఖాళీని తాము భర్తీ చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతేకాకుండా, 2004 నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ప్రజల పట్ల 'ప్రేమ', 'ఆప్యాయత' వంటి పదాలను తాను ఎప్పుడూ బహిరంగంగా వ్యక్తం చేయలేదని రాహుల్ అంగీకరించారు. యాత్రలో ఈ పదాలను ఉపయోగించడం ప్రారంభించాక, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని, వారు కూడా తన పట్ల ప్రేమను వ్యక్తం చేయడం మొదలుపెట్టారని అన్నారు.

విధానాలు, భవిష్యత్తు ప్రణాళికల ద్వారా కాకుండా, ప్రేమ, ఆప్యాయతల ద్వారా ప్రజలతో నేరుగా, తక్షణమే కనెక్ట్ అవ్వడం సాధ్యమని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. 'ద్వేషం బజారులో ప్రేమ దుకాణం' (నఫ్రత్ కే బజార్ మే మొహబ్బత్ కీ దుకాన్) అనే నినాదం వెనుక ఉన్న ఉద్దేశ్యం కూడా ఇదేనని, ఎంత ద్వేషం ప్రచారం చేసినా, దానికి ప్రేమ, ఆప్యాయతలతోనే అత్యంత శక్తివంతంగా బదులివ్వగలమని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్పు తన రాజకీయాలను, ప్రజలతో తన సంబంధాన్ని సులభతరం చేసిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## బోర్డర్‌లో ఉద్రిక్తత - మీడియాకు కేంద్రం సూచనలు



న్యూ ఢిల్లీ భారత పాకిస్థాన్ మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగుతోంది.భారత్ సైన్యం అందుకు తగ్గట్టుగానే దీటుగా బదులిస్తోంది. ఈ క్రమంలో దేశంలోమీడియాకు, సోషల్ మీడియా యూజర్లకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది.సరిహద్దుల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నందున మీడియా కవరేజ్ విషయంలో మోదీ ప్రభుత్వం పలు సూచనలు చేసింది. అదే టైంలో సోషల్ మిడియా యూజర్లు, ఇన్ఫ్లుయెన్సర్లకు కూడా ఇవి వర్తిస్తాయని తెలిపింది. పాకిస్థాన్ కవ్వింపు చర్యలు దిగుతున్న వేళ రక్షణపరంగా ప్రభుత్వం కీలకమైన చర్యలు తీసుకుంటుంది. వాటిని కవరేజ్ విషయంలో అత్యుత్సాహం చూపించొద్దని హితవు పలికింది.రక్షణ చర్యలను లైవ్ కవరేజ్ చేయొద్దని తెలిపింది.మీడియాకు పలు సూచనలు చేస్తూ కేంద్ర సమాచార ప్రసార శాఖ ఓ ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది.. ""జాతీయ భద్రత దృష్ట్యా, అన్ని మీడియా ప్లాట్ఫామ్లు, వార్తా సంస్థలు, సోషల్ మీడియా వినియోగదారులు రక్షణ కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారం చేయకూడదు.' అని పేర్కొంది. ఇలా చేయడం వల్ల దేశానికి సంబంధించిన కీలకమైన వ్యూహాత్మక నిర్ణయాలు శత్రువులు పసిగట్టే ప్రమాదం ఉంది.ఇక్కడ అధికారులకు, ప్రభుత్వానికి చిక్కులు వచ్చే ఆస్కారం ఉంది. అందుకే అలాంటి ప్రయత్నం చేయొద్దని కేంద్రం సూచించింది.జాతీయ భద్రత దృష్ట్యా రక్షణ కార్యకలాపాలు, భద్రతా దళాల చర్యలను ప్రత్యక్ష ప్రసారం చేయకుండా ఉండాలని మీడియా ఛానెళ్లకు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేసింది."జాతీయ భద్రత దృష్ట్యా, అన్ని మీడియా ప్లాట్ఫారమ్లు, వార్తా సంస్థలు , సోషల్ మీడియా వినియోగదారులు రక్షణ మరియు ఇతర భద్రతా సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను నివేదించేటప్పుడు అత్యంత బాధ్యత వహించాలని, ప్రస్తుత చట్టాలు ,నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు" అని పేర్కొన్నారు.

ప్రత్యేకంగా రియల్-టైమ్ కవరేజ్, దృశ్యాల ప్రసారం, రక్షణ కార్యకలాపాలు , సైన్యం కదలికలకు సంబంధించిన సమాచారం బహిర్గతం చేయొద్దని చెప్పింది. సున్నితమైన సమాచారాన్ని ముందస్తుగా బహిర్గతం చేయడం వల్ల అనుకోకుండా శత్రువులకు సహాయం చేసినట్టే అవుతుందని అన్నారు. దేశం ప్లాన్ను అమలు చేయడంలో ఇబ్బంది కలగడమే కాకుండా సైన్యం భద్రతకు ప్రమాదం కలిగించవచ్చు అని తెలిపారు.కార్గిల్ యుద్ధం, ముంబై ఉగ్రవాద దాడుల సమయంలో ఇలాంటి ఘటనలు ముప్పు తెచ్చినట్టు మంత్రిత్వ శాఖ చెప్పుకొచ్చింది. 'అపరిమిత కవరేజ్ జాతీయ ప్రయోజనాలపై ఊహించని ప్రతికూల పరిణామాలను కలిగించిందని' ఆందోళన వ్యక్తం చేసింది.

"గత ఘటనలు బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ ప్రాముఖ్యత గుర్తు చేస్తున్నాయి. కార్గిల్ యుద్ధం, ముంబై ఉగ్రవాద దాడులు (26/11), కాందహార్ హైజాక్ ఘటనల సమయంలో అపరిమిత కవరేజ్ ప్రతికూల పరిణామాలకు కారణమైంది " అని మంత్రిత్వ శాఖ పేర్కొంది.కేబుల్ టెలివిజన్ నెట్వర్క్ (సవరణ) నియమాలు, 2021లోని రూల్ 6(1)(%జూ%)ని పాటించాలని మంత్రిత్వ శాఖ అన్ని టీవీ ఛానెల్లకు సూచించింది. "భద్రతా దళాలు చేసే ఏదైనా ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ఏ కేబుల్ సర్వీస్లో ప్రసారం చేయకూడదు. దీనిలో మీడియా కవరేజ్ సంబంధిత ప్రభుత్వం నియమించిన అధికారి ఇచ్చిన బ్రీఫింగ్కు మాత్రమే పరిమితం కావాలి. అటువంటి ఆపరేషన్ ముగిసే వరకు ఇది పాటించాలి." అని వెల్లడించింది.పాకిస్థాన్ సరిహద్దుల్లో కవ్వింపుల చర్యలు పాల్పడుతోంది. ఓవైపు చర్చలు ప్రస్తావన తీసుకొస్తూనే మరోవైపు భారత్ సైన్యాన్ని రెచ్చిగొడుతోంది. భారత్ సైన్యం కూడా వాళ్లుకు దీటుగానే జవాబు ఇస్తోంది. ఇంకోవైపు ఏప్రిల్ 22న జరిగిన దాడిలో ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన వారి ఇళ్లను సైన్యం కూల్చి వేస్తోంది. వివిధ మార్గాల్లో సేకరించిన సమాచారం మేరకు ఈ చర్యలు చేపడుతోంది.

## ప్రజల మాటే మా పాలనకు బాట : సీఎం రేవంత్

సీఎం రేవంత్ వివరించారు. పారిశ్రామికవేత్తలతో పోటీ పడేలా తెలంగాణ మహిళలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని, దేశానికే రోల్ నిలిచే కులగణన చేపట్టామని సీఎం తెలిపారు.

## విదేశీ విద్యార్థులకు గుడ్ న్యూస్ - వీసా రద్దుకు బ్రేక్

విదేశీ విద్యార్థులపై ట్రంప్ బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ నేపథ్యంలో తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. అనంతరం.. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ట్రంప్ యంత్రాంగం చర్యలను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్.. ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడించారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు.

**కోర్టు తీర్పుతో హ్యాపీ..**

ఇదిలా ఉండగా.. విదేశీ విద్యార్థులపై బహిష్కరణ వేటు కారణంగా డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. తాజాగా కోర్టు వ్యాఖ్యలతో ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మేధా పాట్కర్ అరెస్టు

ఈ నెల 8న పాట్కర్‌కు ఒక ఏడాది ప్రొబేషన్‌ను మంజూరు చేశారు. నర్మదా బచావో ఆందోళన్ (ఎన్‌బిఎ) నాయకురాలిగా ఆమె చేసిన కృషిని, ఆమె పలు అవార్డుల గ్రహీత అని ఎఎస్‌జె ఉటంకి ంచారు. ఆయన ఉత్తర్వు ప్రకారం, పాట్కర్ ఈ నెల 23 కల్లా ప్రొబేషన్ బాండ్లను సమర్పించవలసి ఉంది. అయితే, ఆ విధంగా ఆ బాండ్లను సమర్పించనందున కోర్టు ఆమెపై ఎన్‌బిడబ్ల్యు జారీ చేసింది.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్.. 38 మంది నక్సలైట్లు మృతి!

తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగుడెం పరిధిలోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు సమాచారం. గతవారం రోజులుగా కర్రెగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలు ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. సుమారు 5,500 మందితో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్‌పీఎఫ్, ఎస్‌టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 38 మంది నక్సలైట్లు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా భారీగా పెరిగే అవకాశం ఉందని సమాచారం. కానీ, మావోల మృతిపై ఇప్పటివరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాగా, కర్రెగుట్టల కూంబింగ్ కొనసాగుతున్న వేళ శుక్రవారం మధ్యాహ్నం బస్తర్ మావోయిస్టుల ఇంచార్జ్ పేరిట లేఖ ఒకటి విడుదలైంది. ఆ లేఖలో ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలని, తాము శాంతి చర్చలకు సిద్ధమని కేంద్రంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మావోలు విజ్ఞప్తి చేశారు.

సత్యమేవ జయతే



# ఆదిలాబాద్ జిల్లా నుంచి తరలనున్న 10 వేల మంది



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఈ నెల 27న వరంగల్ జిల్లాలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆదిలాబాద్ జిల్లా గులాబీ శ్రేణులు సన్నద్ధమయినట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల నుంచి 10వేల మంది వరంగల్ సభకు హాజరవుతారని ఇందు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. వరంగల్ సభకు పట్టణం, పల్లె తేడా లేకుండా అంద రూ హాజరవుతారని ఇందుకోసం రవాణా సౌకర్యం కల్పించామన్నారు. జిల్లా నుంచి 30 ఆర్టీసీ బస్సులు 150 క్రూజర్లుతో పాటు సొంత వాహనాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు వస్తారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం వినేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, తమ అంచనాలు మించి సభకు తరలిరానున్నట్లు చెప్పారు. ఎండల తీవ్రత కారణంగా ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇన్‌చార్జిల నియామకం

జిల్లాలో ఇప్పటికే గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి వరంగల్‌కు వచ్చే వారి వివరాలు సేకరించామని, ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాలకు ఇన్‌చార్జిలను నియమించామన్నారు. వారు కార్యకర్తలను తీసుకుపోయి క్షేమంగా తిరిగి తిరిగివచ్చేలా బాధ్యతలు తీసుకుంటారన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని 49 వార్డులు ఉండగా వార్డుల వారీగా బస్సులు అందుబాటులో ఉంచామని ఉదయం టిఫిన్స్ చేసిన తర్వాత రాంలీలా మైదానం నుంచి బస్సులు వరంగల్‌కు బయలుదేరుతాయన్నారు.

సభ తర్వాత కాంగ్రెస్, బీజేపీల మనుగడ ప్రశ్నార్థకం..

కాంగ్రెస్ 15 నెలల పాలనపై ప్రజలు విసుగు చెందారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలు మోసం చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిలిచిపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, సభ తర్వాత కాంగ్రెస్‌తో పాటు బీజేపీ పార్టీల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు.

# ఉపాధి కూలీలకు కత్తెర. పని దినాల్లో సగానికి పైగా కోత

**పథకం నిర్వీర్యానికి కొనసాగుతున్న కేంద్రం కుట్ర**

**- జిల్లాకు 14.15 లక్షల పనిదినాలు మాత్రమే కేటాయింపు**

**- ఇవి ఏ మూలకు సరిపోవంటూ అధికారుల పెదవి విరుపు**

**- కేంద్రం తీరుతో కూలీల్లో ఆందోళన**



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, నిర్వీర్యం చేసే పరంపర జిల్లాలో కొనసాగుతున్నది. ఇప్పటికే ఏటేటా ఈ పథకంలో భాగంగా చేపట్టాల్సిన పనుల సంఖ్యతో పాటు, కూలీలకు పనులు కల్పించేందుకు సవాలక్ష నిబంధనలు అమల్లోకి తెచ్చిన కేంద్రం, తాజాగా వారికి పని దినాల కల్పనలో భారీగా కోత విధించింది. దీంతో, జిల్లాలో గతేడాదికంటే సగం పని దినాలు తగ్గగా, ఈ ఆర్థిక సంవత్సరంలో జాబ్ కార్డులు ఉన్న కూలీలందరికీ పని కల్పన గగనకుసుమమనే చర్చ అధికార వర్గాల్లో కొనసాగుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా కోత విధించిన నేపథ్యంలో జిల్లాకు కేవలం 14.17 లక్షల పనిదినాలను మాత్రమే కేటాయించింది. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 28 లక్షల 35 వేల పని దినాలు కల్పించేందుకు అనుమతించగా, 29.57 లక్షల పని దినాలు నమోదయ్యాయి. 104 శాతం లక్ష్యాన్ని సాధించగా, 92,163 మంది కూలీలు పనులను సద్వినియోగం చేసుకున్నారు. లక్ష్యానికి మించి పనులు కల్పిస్తున్న నేపథ్యంలో, ఈసారి పనిదినాలు పెంచుతారనే ఆశతో కూలీలు, అధికారులు ఉండగా, అందరి అంచనాలు తలకిందులు చేస్తూ పని దినాల్లో భారీగా కత్తెర పెట్టడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. కేంద్రం మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు జరగటం లేదనే సాకుతో పని దినాలు తగ్గిస్తుండగా, జిల్లాలో లక్షకు పైగా ఉన్న క్రియాశీల కార్యకర్తలకు ఈసారి పూర్తిస్థాయిలో ఉపాధి లభిస్తుందా లేదా అన్న అయోమయం నెలకొంది.

- రెండు నెలల్లో సగానికి పైగా పూర్తి చేసేలా లక్ష్యం

ఈ ఆర్థిక సంవత్సరం కేటాయించిన 14 లక్షల17వేల 500 పనిదినాలలో ఎప్రిల్లో 4.5 లక్షలు, మే నెలలో 5 లక్షల పనిదినాలు కల్పించేలా అధికారులకు లక్ష్యం విధించారు. మేనెల అంతా పనులు జరుగుతాయి. జూన్లో వ్యవసాయ పనులు ప్రారంభమైతే ఉపాధి పనులకు హాజరయ్యే వారి సంఖ్య తగ్గుముఖం పట్టినా, నాలుగైదు నెలల్లోనే లక్ష్యం చేరుకునే అవకాశముంది. ఆ తర్వాత ఏడు నెలలు ఉపాధి పనులకు విరామం ఇస్తారా లేక సర్దుబాటు చేసి పనులు కల్పిస్తారా అన్నది తేలడం లేదు.

గతంలో లక్ష్యానికి మించి కూలీలు హాజరైతే పనిదినాలలో కొంత సర్దుబాటు చేసి అందరికీ పనులు కల్పిం చేవారు. కానీ, ఈ ఏడాది మాత్రం నిర్దేశించిన మేరకు మించి పనులు చేయించొద్దని కేంద్రం నుంచి స్పష్టమైన ఆదేశాలు అధికారులకు అందాయి. దీంతో, డిమాండ్ ను బట్టి పని కల్పించడం కాకుండా, ఉన్న పని దినాలకు అనుగుణంగా మాత్రమే కూలీలకు పనులు సూచిస్తూ, పనులు కొనసాగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దీంతో, రాష్ట్రంలో ఉపాధి ఆధారిత పనిదినాలు తగ్గుతాయని, ఈ ప్రభావం కూలీలపై పడే అవకాశాలు మెండుగా ఉంటాయనే ఆందోళన వెల్లువెత్తుతున్నది.

- పనిదినాలు తగ్గాయి : వేణుగోపాల్, డిఆర్డీవో


గతేడాది ఉపాధి హామీ పథకం కింద 29.57 లక్షల పనిదినాలు జరిగాయి. 104 శాతం పని దినాలు నమోదయ్యాయి. ఈసారి జిల్లాకు 14.17లక్షల పని దినాలు మాత్రమే కేటాయించారు. సగానికి సగం పనిదినాలు తగ్గాయి. రాబోయే నాలుగైదు నెలల్లో లక్ష్యం పూర్తవుతుంది.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి



సత్యమేవ జయతే/హత్నూర: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలనీ మండల వైస్ ఎంపీపీ పండుగల లక్ష్మి రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన హత్నూర గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు, మాయదారి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు దిగిరిపోతుందోనని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ వర్గాల ప్రజలు మోసపోతున్నారని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలంతా ఆత్మగౌరవంతో బ్రతికారని కేసీఆర్ గత పదేళ్ళలో చేసిన అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని అన్నారు. రైతులకు రైతుబంధు, 5లక్షల రైతుభీమా, ఆసరా పెన్షన్లు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు, ఆడబిడ్డల పెళ్లికి,కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులు ఇచ్చి కేసీఆర్ ప్రజలకు అండగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కెసిఆర్ 14 ఏళ్ళు సుదీర్ఘమైన పోరాటం చేసి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ళలో దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. మళ్లీ ప్రజలు కేసీఆర్ పాలన కోరుతున్నారని ఎన్నికలు ఎప్పుడొచ్చిన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ 25వ. రజతోత్సవ సభ దేశ చరిత్రలోనే పెద్ద సభ అని, బీఆర్ఎస్,నాయకులు,అభిమానులు, ఊరూవాడా ఉప్పెనల కదిలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ మహంకాళి నాగేందర్. మాజీ జెడ్పిటిసి ఆశయ్య. పిఏసిఎస్ డైరెక్టర్ గుండ రాములు. మాజీ ఉపసర్పంచ్ మెరాజ్. తాజా మాజీ వార్డు సభ్యులు ఖదీర్. బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ చెక్క రవీందర్ గౌడ్. నాయకులు. గొల్ల యాదయ్య. మాణిక్ రెడ్డి. ఖాజా భాయ్. యాదగిరి ముదిరాజ్. నల్లోల్ల ఎల్లయ్య. పొట్లగళ్ల లక్ష్మయ్య. నల్లోల్ల నాగేష్. నీరుడి యాదగిరి. బిగాల చంద్రయ్య. నీరుడి రాములు. శంకరయ్య. నర్సింలు. సాబేర్. యాదగిరి. బొందిలి బబ్లు. బాబా. ఇతర నాయకులు యువకులు పాల్గొన్నారు.

# అలంపూర్ జోగులాంబ ఆలయానికి అదానీ సిమెంట్..




సత్యమేవ జయతే - అలంపూర్ అలంపూర్ : అలంపూర్‌లోని శక్తిపీఠం శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామివారి దేవస్థానానికి అదానీ యాజమాన్యం 520 బస్తాల సిమెంట్‌ను సమర్పించింది. ఇటీవల ఓరియంట్ సిమెంట్ కంపెనీని అదానీ సంస్థ కొనుగోలు చేసింది. టేకోవర్ ప్రక్రియ పూర్తిచేసుకోవడంతో చిత్తాపూర్ ఫ్యాక్టరీలో సిమెంట్ ఉత్పత్తి ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీ నుంచి మొదటి సిమెంట్‌లోడ్‌ను జోగులాంబ ఆలయానికి సమర్పించారు. ఈ మేరకు కంపెనీ ప్రతిథుల బృదంతోపాటు 520 సిమెంట్ బస్తాలతో కూడిన లారీని దేవస్థానికి పంపించింది.

అధికారులు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అదానీ సిమెంట్ కంపెనీ పేరుపై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదానీ సిమెంట్ కంపెనీ జోనల్ హెడ్ కే. నరేష్, టెక్నికల్ ఇంజినీర్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 న భూభారతి పై అవగాహన సదస్సు

**హత్నూర తహసిల్దార్ ఫర్విన్ షేక్**




సత్యమేవ జయతే/హత్నూర: ఈనెల 28 న సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లోని ఎస్ ఎస్ ఆర్ గార్డెన్ లో భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు హత్నూర తహశీల్దార్ పర్వీన్ షేక్ తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 28న నిర్వహించిన భూభారతి పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి, ఎంపీ ఎమ్మెల్సీలు ఎమ్మెల్యే లు పాల్గొనున్నట్లు ఆమె పేర్కొన్నారు. హత్నూర తహశీల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో నిర్మించిన డార్మెంటరీ సిసి రోడ్డు ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ ఫర్విన్ షేక్ పేర్కొన్నారు. భూభారతి అవగాహన సదస్సుకు మండలంలోని రైతులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి.

**- చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన అలంపూర్ బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**




సత్యమేవ జయతే - అలంపూర్ నియోజకవర్గం ఐజ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు, జిల్లా వాక్ఫ్ బోర్డు సభ్యులు జమాలుద్దీన్ గారితో కలిసి ఆవిష్కరించారు

ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పుట్టిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ. మాన ఇంటి పార్టీ పండగకు పెద్ద ఎత్తున తరలివస్తామని మైనార్టీ నాయకులందరూ కూడా మద్దతు తెలిపారు అని అన్నారు.

కెసిఆర్ పరిపాలన కాలంలో తెలంగాణ సంతోషంగా ఉండేది.

ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే తెలంగాణ రాష్ట్రం సంక్షోభమును అనుభవిస్తున్నది.

రేపు వరంగల్ లో జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవ రాజతోత్సవం రాష్ట్రంలోనే కనువిప్పు కలిగే విధంగా కెసిఆర్ గారి నాయకత్వంలో జరగబోతుంది. వారి మాటలు వినాలని రాష్ట్రములో అందరూ కూడా వేయికళ్లతో చూస్తున్నారని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని నిండా ముంచిన కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని అన్నారు.


మళ్లీ వచ్చేది కేసీఆర్ గారే. వారి నాయకత్వంమే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు.

ఈ కార్యక్రమం లో వి రాజు, వాజీద్, భీమన్న, బీరప్ప, శ్రీనివాసులు సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఊళ్లో.. భూ భారతి సదస్సులు..!

**ముహూర్తం ఖరారు చేసిన అధికారులు**

**గ్రామంలోకి రెవెన్యూ అధికారులు..**




. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన భూ భారతిని పకడ్బందీగా అమలు చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతిని తీసుకవచ్చిన సంగతి తెలిసిందే. ఈనెల 14న డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని పలు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నారు.

మిగతా జిల్లాల్లో మండలాల వారిగా ఒక్కో గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు మండలంలో ఒకే గ్రామంలో సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సదస్సులను ప్రతి మండలంలోని ప్రతి ఊళ్లో నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో వచ్చే నెల 1వ తేది నుంచి ప్రతి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొని భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ధరణిలో జరిగిన తప్పులను ఎలా సవరించుకోవాలో..? ఇతర సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో అవగాహన కల్పిస్తారు. ఈ సదస్సులను రైతులు సద్విని యోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

# ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రోడ్డుపై బైటాయించిన రైతులు.. సీఎం డౌన్ డౌన్ అంటూ

సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం రైతులు నిరసన తెలిపారు. రోడ్డుకు అడ్డంగా బైటాయించి సీఎం రేవంత్ రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ధాన్యం రాశులను దహనం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి 45 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేయక పోవడంతో అజ్మీరా తండాలోని రోడ్డుపై ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి పాలనపై అవగాహన లేక రైతులు రోడ్డెకుతున్నారన్నారు. వరి కోతలు కోసి నెలలు గాడుస్తున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యారన్నారని ఆరోపించారు.
ధాన్యం తూకం వేసినా బస్తాలు తరలించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వడ్ల రాశులు కొనుగోలు కేంద్రంలో పేరుకుపోతున్నాయన్నారు. మరో వైపు వర్షాలు కురిసి వడ్లు తడిసి ముద్దవుతున్నాయని పేర్కొన్నారు. అవగాహన లేని సీఎంతో రైతులకు ఈ దుస్థితి నెలకొంటున్నదని మండిపడ్డారు. రాస్తారోకోతో సుమారు రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రశాంత్ రెడ్డి రైతులతో మాట్లాడి ధర్నా విరమింపజేశారు.



## వేయిస్తంభాల దేవాలయంలో రుద్రేశ్వరస్వామి కళ్యాణోత్సవం..



సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : చారిత్రాత్మక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో శనిత్రయోదశి మాసశివరాత్రిని పురస్కరించుకొని ఉత్తిష్ఠ గణపతి ఆరాధన రుద్రేశ్వరస్వామికి ఏకాదశి రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకములు నిర్వర్తించినట్లు ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. అనంతరం ఆలయ నాట్యమండపంలో ఉత్సవ శనీశ్వరమూర్తికి తిలతైలాభిషేకాలు శనిదోష నివారణకై భక్తులు తైలాభిషేకం నిర్వర్తించుకున్నారు. ఈ సందర్భంగా రుద్రేశ్వరస్వామికి ఆగామనుసారంగా స్వామివారి మాసకల్యాణోత్సవం వైభవంగా నిర్వర్తించారు.
కంకణధారణ, జీలకర్ర బెల్లం పాదప్రక్షాళన వరప్రవరములతో మహాసంకల్పంతో లగ్నాష్టకములతో మంగళగౌరీ పూజనిర్వర్తించి మంగళ సూత్రధారణ తలంబ్రాలు షోడశోపచార పూజలు నీరాజన మంత్రపుష్పములు 2021లో మే నెలలో శనిత్రయోదశి మాసశివరాత్రి కలిసి రావడం జరిగిందన్నారు. మళ్లీ నాలుగు సంవత్సరాల తర్వాత ఈరోజు మాసశివరాత్రి శనిత్రయోదశి కలిసి రావడం వలన భక్తులు విశేషంగా భావించి తమ దోషాలు తొలగిపోవాలని శనిపూజలు శివపూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైదిక బృందం గంగు మణికంఠ శర్మ, ప్రణయ్ శర్మ, సందీప్ శర్మ పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డి.అనిల్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణపై అసంతృప్తి.. అధికారులపై సూర్యాపేట కలెక్టర్ ఆగ్రహం



సత్యమేవ జయతే - సూర్యాపేట
సూర్యాపేట : రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం నేరేడుచర్లలోని మార్కెట్ యార్డులో స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించగా కొనుగోలు కేంద్రం నుండి కేటాయించిన మిల్లులకు తరలిస్తున్న ధాన్యం వే బిల్లుల్లో ధాన్యం తూకం నమోదు చేయకపోవడం పట్ల సీఈఓ శ్రీనివాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో వేయింగ్ మిషన్ సరిపోవడం లేదని మిల్లుల వద్ద వేబ్రిడ్జిలో వేసిన తూకాన్ని నమోదు చేస్తున్నట్లు సీఈఓ తెలుపగా వేయింగ్ మిషన్ సక్రమంగా లేనప్పుడు కొనుగోలు కేంద్రాన్ని ఎందుకు నిర్వహిస్తున్నావని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రం నుండే సరైన తూకం వేసి సాంద్రత పర్యవేక్షించి మిల్లులకు ఎ ొ ం ఎ ి ం చ ా ల న ా ్ ం ొ ు . రైతులు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం రాశుల వివరాలు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించగా సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేదు. రైతుల ధాన్యం రాశులు ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. ధాన్యం తెచ్చిన రైతుల పేర్లు, వే బిల్లుల్లో వేర్వేరుగా నమోదు చేయడంపై కలెక్టర్ అడుగగా కౌలు రైతులు, రైతుల పేర్లు నమోదు చేసినట్లు సీఈఓ శ్రీనివాస్ తెలిపారు. వే బిల్లులో ఉన్న రైతుల వివరాలపై హుజూర్‌నగర్‌లో కేటాయించిన శ్రీదేవి మిల్లులో పరిశీలించాలని ఆర్డీఓ శ్రీనివాసులును ఆదేశించారు. అనంతరం స్థానిక హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న వేర్ హౌస్ గోదామును పరిశీలించి లోడింగ్ అన్‌లోడింగ్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తాసీల్దార్ సురగి సైదులు, ఎండీఓ సోమ సుందర్‌రెడ్డి, ఎంపీఓ హరిసింగ్ ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సీఐటీయూ



సత్యమేవ జయతే - నల్లగొండ
నల్లగొండ : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం దేశ వ్యాప్తంగా మే 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం, తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణం నెహ్రూగంజ్‌లోని హమాలి ఆఫీస్ లో పట్టణ ఎగుమతి, దిగుమతి హమాలి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అలాగే కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని తెలిపారు.
కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందన్నారు. 2025- 26 బడ్జెట్‌లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని తెలిపారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్యం, రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణారహితంగా అమలు చేస్తుందని దుయ్యబట్టారు.
కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్స్ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ సమ్మె విజయవంతానికి కార్మిక లోకం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అద్దంకి నరసింహ, పట్టణ నాయకులు అవుట రవీందర్, నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఔరేశు మారయ్య, సభ్యులు రోడ్డ నాగరాజు, వీరబాబు, వెంకన్న, అంజయ్య, లింగస్వామి సందీప్, రాజు, నరసింహ, ఎస్.నాగరాజు పాల్గొన్నారు.

## దంపతుల ప్రాణాలను బలిగొన్న అక్రమ సంబంధం.

సత్యమేవ జయతే - ఆదిలాబాద్
ఆదిలాబాద్ : అక్రమ సంబంధానికి అడ్డొస్తుందని భార్యను చంపేశాడు.. ఆ తర్వాత తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్‌లో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గుడిహత్నూర్ గ్రామానికి చెందిన లతపతే మారుతి(36), కీర్తి(30)కి కొన్నేండ్ల క్రితం వివాహమైంది. మారుతి డెయిరీ ఫామ్ ఓనర్ కాగా, భార్య ఇంటి వద్దే ఉంటుంది. మారుతి మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. దీంతో భార్య ప్రశ్నించగా, ఆమెను గురువారం చంపేశాడు. అనంతరం తప్పించుకుని పారిపోయాడు. ఇక శనివారం ఉదయం మారుతి గ్రామ శివార్లలో శవమై తేలాడు. మారుతి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే మారుతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతుడి తండ్రి జగన్నాథ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## సిరిసిల్ల లో మరోసారి ఫ్లెక్సీ లో పోటో వివాదం..!



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల నియోజకవర్గంలో అధికారిక కార్యక్రమంలో ఫ్లెక్సీలో ఫొటోల వివాదం మరోసారి విమర్శలకు తావిస్తుంది. ఇటీవలే సిరిసిల్లలో అపరిల్ పార్కు ప్రారంభోత్సవంలో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ఎంపీ బండి సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫొటో లేకుండానే కార్యక్రమంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారులు తేరుకొని, ఫ్లెక్సీని తొలగించిన విషయం తెలిసింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా శనివారం తంగళ్లపల్లి మండలం కేంద్రంలోనీ రాజా ప్రపుల్ల రెడ్డి ఫంక్షన్ హాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో మరోసారి వివాదం నెలకొంది.ఫ్లెక్సీలో ఈ సారి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఫొటోలను ఎట్టకేలకు ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫొటో లేకపోవడంపై విమర్శలకు తావించింది. దీంతో మరోసారి అధికారుల తీరుపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది.

## పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా వరంగల్‌లో సైకిల్ ర్యాలీ



సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : కశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది ఏఆర్ అడ్మిన్ ఏసీపీ అంతయ్య అన్నారు. శనివారం ఉదయం ట్రైసిటీ రైడర్స్, ఏజే పైడిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనరేట్ నుంచి నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మీ దుస్తుల్లో వచ్చిన నరరూప రాక్షసులైన టెర్రరిస్టులు హిందూ టూరిస్టులను టార్గెట్ చేస్తూ 28 మంది ప్రాణాలను తీసిన ఘటనను దేశం మొత్తం ఖండిస్తున్నదని చెప్పారు. ఈ ఘటనకు పాల్పడిన ముష్కరులను తగిన విధంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా దోషులను పట్టుకొని మరణశిక్ష విధించాలన్నారు.
ఇలాంటి ఆపత్కాల సందర్భంలో భారతీయులందరం ప్రభుత్వానికి మద్దతుగా నిలబడి పాకిస్తాన్ దేశం సృష్టిస్తున్న మారణహోమాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ కి మీదుగా భద్రకాళి గుడి వరకు వెళ్లి తిరిగి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మట్టేవాడ ఇన్స్పెక్టర్ గోపి, ట్రైసిటీ రైడర్స్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జయరాజ్, విద్యాసాగర్, ఏ.జే పెడల్స్ అధినేత జయంత్, కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ భారతి అవగాహన సదస్సులో కాంగ్రెస్ నాయకులు.. బీజేపీ మండిపాటు



సత్యమేవ జయతే - కల్వకుర్తి
కల్వకుర్తి : కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవన్‌లో శనివారం జరిగిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు రసాబాసగా జరిగింది. వేదికపై కాంగ్రెస్ నాయకులే అధికంగా ఉండడం, వారిలో రైతులు కానివారు ఉండడంతో బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు.
జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్‌తో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్న సదస్సులో వేదికపై కాంగ్రెస్ నాయకులు ఉండడంపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఒకదశలో ఇరువురు గట్టిగా వాదనలు చేసుకున్నారు. అవగాహన సదస్సా లేక కాంగ్రెస్ పార్టీ మీటింగా అంటూ బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులను మాత్రమే పిలిచి సమాచారాన్ని తెలియజేస్తే సరిపోతుందని విమర్శించారు.
ఈ అవగాహన సదస్సు కేవలం కాంగ్రెస్ నాయకులకు తెలిస్తే రైతుల సమస్యలు పరిష్కారమవుతాయా అంటూ ధ్వజమెత్తారు. చివరకు అదనపు కలెక్టర్ జోక్యం చేసుకుని ఇరువుని శాంతింపజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి వల్ల రైతుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాన్ని భూ సమస్య లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం కోసమే నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలు చేస్తుదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రాములు, ఏవో సురేష్, ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాహారం అందిస్తేనే ఆరోగ్యం.. ఎఫ్ సీఐ మేనేజర్ వెంకటేష్ సాగర్



సత్యమేవ జయతే - పెద్దపల్లి
పెద్దపల్లి : పిల్లలకు ఎదిగే దశలో చదువు జ్ఞానాన్ని అందిస్తుందని అందుకే వారికి చిన్నతనం నుంచే మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని ఎఫ్‌సీఐ మేనేజర్ వెంకటేష్ సాగర్ అన్నారు. జిల్లా కేంద్రమైన పెద్దపల్లి పట్టణంలోని శాంతి నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం స్థానిక మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు లైశెట్టి భిక్షపతి, సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఇవ్వాల్సిన డైట్ ఆహారంతో పాటు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు పండ్లు, బ్రెడ్ బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక ఎఫ్‌సీఐ సిబ్బంది ఆకుల రాజేష్, అసిస్టెంట్ మేనేజర్‌విష్ణు వర్ధన్, మహేందర్, సాయి కళ్యాణ్, తిరుపతితో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ చార్టర్ ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి, అంగన్వాడీ కేంద్రం టీచర్ అనితతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# భూ భారతితో సాదాబైనామా సమస్యలు పరిష్కారం : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సత్యమేవ జయతే - సూర్యాపేట సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన భూ భారతి చట్టం ద్వారా సాదాబైనామా దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. శనివారం పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. భూ భారతి చట్టం ద్వారా అధికారులకు మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. 2014 ముందున్నటువంటి సాదాబైనామాల లబ్ధిదారుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు భూధార్ కార్డు అందజేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా చూసే విధంగా ఏర్పాటు చేసిన చట్టమే భూ భారతి చట్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంపీడీఓ లక్ష్మి, తాసిల్దార్ కమలాకర్, మండల ప్రత్యేక అధికారి శంకర్, వ్యవసాయ అధికారి కళ్యాణ చక్రవర్తి, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, నాయకులు గోపాల్, మోతిలాల్, సుబ్బారావు, నరసింహారావు పాల్గొన్నారు.




## నేడు జరపతల పెట్టినచలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### బి ఆర్ టీ యు వికారాబాద్ జిల్లా. అధ్యక్షులు టైగర్ భూమొల్ల.కృష్ణయ్య.




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... నిచ్చారు. ఈనెల 27వ, తేదీన, వరంగల్లోని బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి, 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా, పార్టీ రజతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి.ఆర్.టి.యు నాయకులు, కార్మిక వర్గం, పెద్ద ఎత్తున పాల్గొవాలని ,వేలాదిగా తరలి రావాలని, విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ గారు టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ సాధన కోసం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం, 14 సంవత్సరాలు నిర్విఘ్నంగా పోరాటం చేసి, కోట్లాదిమంది తెలంగాణ ప్రజల్ని పోరాటంలో దింపి, గల్లి నుండి ఢిల్లీ వరకు తెలంగాణ నినాదాన్ని ప్రజల గుండెల్లో తీసుకెళ్లి, అప్పటి ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెడల్ వంచి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. సాధించిన తెలంగాణలో ముఖ్యమంత్రిగాఉన్న కేసీఆర్ గారు దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి, ప్రజలకు ఉపయోగపడే, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి బంగారు.బంగారు తెలంగాణ దిశగా పాలన సాగించిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, వాటి అమలు కోసం కృషిచేసి, వాటిని సాధించిన స్వప్నికుడు మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ, అధినేత కెసిఆర్ గారిని, గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ గారి నాయకత్వంలో ,తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా, అన్ని రంగాలలో ముందుకెళ్లిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కస్తూర్బా స్కూల్స్, వేలాదిగా స్థాపించి, దళిత బిడ్డలకు, మైనార్టీ బిడ్డలకు ,వెనుకబడిన తరగతుల బిడ్డలకు, గిరిజన బిడ్డలకు, నాణ్యమైన విద్యను అందించడంలో విజయం సాధించారని, అన్నారు. ప్రత్యేకంగా జిల్లాకి ఒక మెడికల్ కాలేజ్, స్థాపించిండని అన్నారు. ప్రతి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాలను, అన్ని డిపార్ట్మెంట్లు ఒకే దగ్గర ఉండే విధంగా, కలెక్టర్ కార్యాలయలను నిర్మించాడని , ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను నిర్మించాడని అన్నారు. కరువుతో అల్లాడుతున్న తెలంగాణలో, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన త్రాగు నీరుని, నల్లాల ద్వారా ఇంటింటికీ అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. కరువుతో అల్లాడుతున్న తెలంగాణ రైతులకు ,చెరువులను పునరుద్ధరిస్తూ ,మిషన్ కాకతీయ పేరుతో, చెరువులను అభివృద్ధి చేసి, వన సంరక్షణ, హరితహారం పేరుతో, వర్షాలు ఎక్కువ పడి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా చూసినటువంటి మహానుభావుడు అని గుర్తు చేశారు. వృద్ధులకి, వితంతువులకి, అంగవైకల్యం గల వారికి, 2వేల 3, వేల పెన్షన్ను పెంచి, వారికి పెద్దకొడుకుగా,పెద్దన్నగా, మారాడని, గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,పేరుతో ఆడపిల్లలకి ఒక లక్ష 116 రూపాయలు ఇచ్చి, పెద్ద మామగా మారినటువంటి సంగతి మర్చిపోరాదు అన్నారు, హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి, మల్టీ నేషనల్ కంపెనీలను, తీసుకువచ్చిన గణత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసావాలు జరిగే టట్టు చేసి, కేసీఆర్ కిట్టు పేరుతో 13వేల రూపాయలు అందించిన ఘనత, కేసీఆర్ కే దక్కింది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ,కెసిఆర్ పాలనలో, బంగారు తెలంగాణగా మారి, సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసి, ఎన్నికల్లో గెలిచి, సంవత్సరం నర కాలంలోనే, ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క రంగం ప్రజలు సంతోషంగా లేరని, అందరూ బాధపడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన శాసనసభ్యులు, ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలును ,420 హామీలను ,అమలు చేయాలని ,కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రభుత్వాన్ని, ఎప్పటికప్పుడు, నిలదీస్తుందని, గుర్తు చేశారు. నేడు జరగబోయే వరంగల్ ల్లో జరగబోయే రజదోత్సవ సభలో, అనేక తీర్మానాలు చేయబోతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం పై, పోరాటాలకు పిలుపునివ్వబోతున్నామని, రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీనీ బలంగ చేయబోతున్నామని,అనేక నిర్మాణం మార్పులు జరగబోతున్నాయని ,గుర్తు చేశారు. కావున వికారాబాద్ జిల్లా నుండి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక వర్గం, పెద్ద ఎత్తున కదలాలని ,వేలాదిగా తరలి రావాలని, పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో నిరుపేదల సొంత ఇంటీ కలను నిజం





### వికారాబాద్ పట్టణ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .అర్ధ సుధాకర్ రెడ్డి.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 1 కొత్త గడి లో సాయంత్రం భారీ ఈదురుగాలులతో కురిసిన వడగళ్ల వానకు కొత్తగడి లో కొన్ని పాత ఇల్లు దెబ్బ తినడం జరిగింది. వార్డు మాజీ కౌన్సిలర్ . వేణుగోపాల్ రెడ్డి గారు ఈ విషయంపై వెంటనే స్పందించి వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి దృష్టికి ఇట్టి విషయాన్ని తెలపడం జరిగింది వెంటనే స్పందించిన సుధాకర్ రెడ్డి కొత్తగడికీ చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి ఘటన స్థలం లోని దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి విషయాన్నీ వెంటనే మండల తహసీల్దార్ గారితో ఫోన్లో మాట్లాడి రెవెన్యూ సిబ్బందీని రప్పించి నష్టాన్ని అంచనా వేయించడం జరిగింది... ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిరుపేదలైన ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం ప్రవేశ పెట్టడం జరిగింది కొత్తగడి లో ఏదైతే ఇండ్లు కూలిపోవడం జరిగిందో వారందరికీ తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ సహకారం తో ఇందిరమ్మ పథకం ద్వారా నష్ట పోయిన బాధితులకు కొత్త ఇళ్లు నిర్మాణం కోసం సహాయం చేసి లబ్ధి చేకూరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ముఖ్య నాయకులు రాజేందర్ రెడ్డి, రాజు, బీరయ్య, మౌలానా మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సత్యమేవజయతేబినారాయణఖేడ్ శంకరంపేట్(అ) మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కలాలి సాయ గౌడ్ ప్రమాదంలో మరణించినందున వారి ఇంటికి వెళ్లి వారి తల్లి, భార్యా, పిల్లలను పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, సీనియర్ నాయకులు సిద్ధ మాణిక రెడ్డి, భూతూర్కరి సుభాష్, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ దత్తు, యాకూబ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, రాజు గౌడ్, సురేందర్ గౌడ్, అమర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ విద్యార్థిని సన్మానించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మండలం పలుగుతాండ భవాని మాత ఆలయ పూజారి కేతావత్ గోపీనాయక్ కుమారుడు కేతావత్ రాహుల్ నాయక్ టిటీడబ్లు రెసిడెన్షియల్ బాయ్స్ నర్సాపూర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందున ఆ విద్యార్థినికి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, టిఆర్ఎస్వి నియోజకవర్గా అధ్యక్షులు అంజాగౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, పిఏసియస్ చైర్మన్ నరసింహారెడ్డి, యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు సర్దార్ నాయక్, తదితరులు ఉన్నారు.

## వరంగల్ సభను విజయవంతం చేద్దాం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప.




సత్యమేవ జయతే: టేక్మాల్వరంగల్లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకత వరంగల్ వేదికగా ఎండగట్టాలని సూచించారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని టేక్మాల్ మండల వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులను కోరారు.

## నర్సాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురి మృతి.



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట వద్దగోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక్క వాహనంపై ఉన్న ముగ్గరు రోడ్డుపై పడడంతో. వారిపై లారీ వెళ్లిపోగా. దీనితో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వృత్తులు కౌడిపల్లి మండలం వెంకట్రావుపేటకు చెందినవారుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు. సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### వికారాబాద్ పట్టణం లో అనంత్ రెస్టారెంట్ ను తనిఖీ చేసిన శానిటరీ ఇన్స్పెక్టర్ యేసుదాస్..




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. కమీషనర్ గారి సూచనల మేరకు శనివారం రోజు పట్టణం లోని అనంత్ బార్ అండ్ రెస్టారెంట్ ఆహార పదార్థాలు చెక్ చేయటం జరిగింది మరియు వారికి రూ.11,500/- జరిమానా విధించారు.ఇట్టి కార్యక్రమములో పర్యవరణ అధికారి శ్రీనివాస్, శానిటరీ జవాన్లు వినోద్ కుమార్,శంకర్, రాజు, ఆశయ్య మరియు మహేందర్ పాల్గొన్నారు.

# నామమాత్రంగా కొనసాగుతున్న మున్సిపల్ తనిఖీలు

**నామమాత్రంగా కొనసాగుతున్న మున్సిపల్ తనిఖీలు**

**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం లో అధికారులు మొద్దు నిద్ర ఎందుకో !!!**




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా .. :కాలం చెల్లిన తినుబండారాలను విక్రయిస్తున్న మోర్ సూపర్ మార్కెట్. మోర్ లో అన్ని మోసాలే, వినియోదారులు పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లకు వెళ్లి ఎక్స్పైరీ డేట్ చూసుకోకుండానే వస్తువులు, తినుబండారాలు కొనుగోలు చేయడం అలవాటుగా మారింది. పెద్ద సూపర్ మార్కెట్లో ఫ్రెష్ ఐటెం దొరుకుతాయని వినియోదారులు భావిస్తారు. కానీ వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఆలంపల్లి రోడ్డులో ఉన్న మోర్ సూపర్ మార్కెట్లో కాలం చెల్లిన తినుబండారాలు వ్యక్రయిస్తున్న ఘటన గురువారం నాడు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ సూపర్ మార్కెట్లలో పదేపదే ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

పూర్తి వివరాల ప్రకారం వికారాబాద్ పట్టణంలో ఉన్న మోర్ సూపర్ మార్కెట్లో గురువారం నాడు ఉదయం ఓ వినియోదారుడు తన పిల్లల కోసం లేస్ ప్యాకెట్స్, చిప్స్ ప్యాకెట్, మరిన్ని వస్తువులను కొనుగోలు చేసేందుకు మోర్ సూపర్ మార్కెట్లోకి వెళ్లాడు, తనకున్న ఆత్రుత్వంలో ఆ వస్తువులను తీసుకొని ఇంటికి వెళ్లిపోయాడు. కాలం చెల్లిన వస్తువులు అని సూపర్ మార్కెట్లో గమనించకుండానే వినియోదారుడు ఆ వస్తువులను కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి పిల్లలకు తినుబండారాలను పంచి పెడదామని చూసేసరికి కాలం చెల్లిన తినుబండారాల డేట్ కనిపించింది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సూపర్ మార్కెట్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని , కాలం చెల్లిన వాటిని మార్కెట్లో పెట్టి సొమ్ము చేసుకుంటున్నా సుపర్ మార్కెట్ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ పాకెట్ పైన డేటును గమనించకుండా చాలా మంది నీ మోసం చేస్తున్నారని , కాలం చెల్లిన తిను బండారాలని గుర్తించాడు. గుర్తించిన వెంటనే ఆ తినుబండారాను తన పిల్లలకి ఇవ్వకుండా సూపర్ మార్కెట్




మేనేజర్ కు ఫిర్యాదు చేశాడు. మేనేజర్ ఆ వస్తువులను చూసి ఈ వస్తువులు మా షాప్ లో విక్రయించిన వస్తువులే అని వినియోధారానికి తెలిపాడు. వినియోగదారుడు అడిగిన ప్రశ్నలకు సూపర్ మార్కెట్ మేనేజర్ ఎలాంటి సమాధానం చెప్పకుండా బిత్తర చూపులు చూసాడు. ఇలాంటి ఘటనలు జరగడం సర్వసాధారణమని వినియోదారునికి తెలిపాడు. వినియోదారుడు చేసేది ఏమి లేక సూపర్ మార్కెట్ నుంచి వెనుదిరిగి వెళ్ళిపోయాడు. సూపర్ మార్కెట్లో జరిగిన సంఘటనను వినియోదారుడు కొంతమందికి ఆ వస్తువులను ఫోటో తీసి షేర్ చేసి మీడియా ముందు తనకు జరిగిన ఘటనను వివరించాడు.నాసిరకం ఫుడ్ ప్యాకెట్లు, ఎక్స్పైరీ డేట్ దాటిన ఉత్పత్తులు కస్టమర్లు అంటగడుతున్నాడన్నారు. అన్ని ఒకే చోట లభిస్తాయి కదా అని వెళ్లిన వినియోదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నాణ్యతలేని ఆహార పదార్థాలను అంటగడుతున్నారన్నారు. నాణ్యతలేని వస్తువులను విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారన్నారు. ఇటీవలే వికారాబాద్ లో గత నాలుగు రోజుల క్రితం రిలయన్స్ సూపర్ మార్కెట్లో ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చిన ఘటన మరువకముందే మోర్ సూపర్ మార్కెట్లో కాలం చెల్లిన వస్తువులను అమ్మడం బాధాకరమన్నారు. ఇంత జరుగుతున్నా కానీ మాకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని సూపర్ మార్కెట్ యాజమాన్యం అన్నట్లు సమాచారం . మామ మాత్రం తనిఖీలు చేస్తూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సూపర్ మార్కెట్లపై చర్యలు తీసుకోవాలి . ఇలాంటి సూపర్ మార్కెట్లపై మున్సిపల్ అధికారులు స్పందించి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని వినియోదారులు కోరుతున్నారు.

# పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులు అందించిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిది నుండి మంజూరు అయిన చెక్కులను ఉమ్మడి మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్ శనివారం అందజేశారు. లబ్ధిదారుల వివరాలు:


అక్లాయి తండా కు చెందిన జాదవ్ జమి బాయి 16000/- జాదవ్ లక్ష్మీ బాయి 13000/- కడ్పల్ కు చెందిన అంజలి, 50000/- బొర్గికు చెందిన మెత్రి అనిత 60000/- , శ్యాంరావు సంతోష్18000/- , చందర్ నాయక్ తండాకు చెందిన మూడ్ రాంనాయక్ 18000/- రాపర్తికు చెందిన సీతారం వైష్ణవి 54500/- మన్సూర్పూర్ కు చెందిన - కర్కని బాల్యయ్య 13000/- సత్యమ్మకు 18000/-. అంతర్ గామ కు చెందిన లంబాడి అనుషబాయి 60000/- వడ్ల ఆనంద్ కుమార్ 24000/- వంగ్దల్ కు చెందిన బిరాదర్ వెంకట్ రావు 15000/- ముర్కుంజల్ కు చెందిన సజిత డి 60000/-బూరుగుపల్లి కు చెందిన పోసాని ప్రవీణ్ 24500/- బాచేపల్లి కు చెందిన ఎర్రోళ్ల కేషయ్య, 12000/-వెంకటాపూర్ కు చెందిన కమ్మరి నర్సింలు 34000/- మాసన్ పల్లి కు చెందిన దేవునూరి శివనాగమ్మ, 56000/- రాంచందర్ తండా కు చెందిన ఆంగోత్ కేస్య నాయక్, 30000/-, 41000/- పెద్దశంకరంపేట కు చెందిన నామ కవితకు 22000/- తుర్కవడగమకు చెందిన గుండె కంటెప్పకు 38000/- గొల్ల మాదమ్మ 24000/- , 6000/- దూడ గౌతమ్ 60000/- సిద్ధంగిర్గకు చెందిన మల్లమ్మకు 46500/- బుడిగే సంజీవరెడ్డికి 36000/- 44000/- ఈ కార్యక్రమంలో





నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రు నాయక్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధానకార్యదర్శి జనార్దన్, పెద్ద శంకరం పేట్ పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి, సత్యం, మనోజ్ పటేల్, సాయి దిగ్వాల్, జగదీష్ పటేల్, మాజీ ఎంపీటీసీ శంకర్, విట్టల్ రెడ్డి, అంజిరెడ్డి, నారాయణ రెడ్డి, సురేష్ నాయక్ తదితరులు కలరు

# తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే








సత్యమేవజయతేబినారాయణఖేడ్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భారత్ సమ్మిట్ ఒక అంతర్జాతీయ వేదిక ఇందులో 100కి పైగా దేశాల నుండి 450 మంది ప్రతినిధులు పాల్గొన్నారు అహింస,సత్యం, న్యాయం, ప్రజాసమ్య%శీ% వంటి కాంగ్రెస్ సిద్ధాంతాలపై దృష్టి సారించి,ప్రపంచ సమస్యల పై ఈ వేదిక చర్చలు జరుగుతున్నాయి, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించేల ఈ సమ్మిట్ రూపొందించబడింది ఇందులో సమాచార వాస్తవాలు యువత రాజకీయాల్లో పాత్ర నూతన ప్రపంచ కూటములు వాతావరణ న్యాయం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి తెలంగాణ ప్రభుత్వం తన అభివృద్ధిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి చాటి చెప్పనుంది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, వివిధ హొదాలో ఉన్న చైర్మన్లు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నాయకులు పాల్గొనడం జరిగింది

## స్టేట్ ఫోర్త్ ర్యాంక్ రావడం గ్రామానికి గర్వకారణం



(సత్యమేవ జయతి కేటి దొడ్డి 17)జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం కొండాపురం కావలి గోపి కుమారుడు ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు 470 మార్కులకి 465 మార్కులు తో స్టేట్ ఫోర్త్ ర్యాంకు గా నిలవడం గ్రామానికి గర్వకారణమని గ్రామ ప్రజలు యువకులు ఆ అబ్బాయిని అభినందించారు పేరు కావలి శీను స్టేట్ ఫోర్త్ ర్యాంక్ ఇలాగే పై చేతులు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని గ్రామ ప్రజలు సమక్షంలో ఆనంద వేడుకలు నిర్వహించారు

**వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్.**



సత్యమేవ జయతే, టేక్మాల్టిఆర్ఎస్ ఎప్పుడు ప్రజల పక్షమే అన్నారు. వరంగల్ లో నేడు 27న నిర్వహించతలపెట్టి బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ కార్యదర్శి నాయికోటీ భాస్కర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ సీఎం కెసిఆర్ పాలనలో అన్నివర్గాలకు సముచిత న్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం పేద బడుగు వర్గాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నేడు వరంగల్ లో జరుగునున్న బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్ నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామంలో అత్యంత శక్తి వంతమైన ర్యాకల్ రేణుక ఎలమ్మ జాతర సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొని రేణుకా ఎల్లమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి మరియు ఖేడ్ మున్సిపాలిటీ మాజీ వైస్ చేర్మెన్ దారం శంకర్ ను శాలువాతో సన్మానించారు వారితో పాటు మాజీ సర్పంచ్ పోలీస్ పటేల్ విఠల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి,మాజీ తాజా ఉపసర్పంచ్ జైపాల్ యాదవ్,విట్టల్ రెడ్డి, రాంరెడ్డి, భూమ్ రెడ్డి గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**నూర్షావల్లి జాతర కార్యక్రమం లో పాల్గొన్న ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు**





సత్యమేవజయతేబినాగల్ గిద్ద మనూర్ మండలం వల్లూరు గ్రామంలో గల నూర్షవల్లి దర్గా జాతర సందర్బంగా ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ పాల్గొని దర్గాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . వారితో పాటు నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, మాజీ పిఏసియస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, సంగారెడ్డి, చంద్రశేఖర్ న్యాయవాది, రమేష్ పటేల్, జ్ఞాన్ రెడ్డి తదితరులు కలరు

సత్యమేవ జయతే



## కాశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ వికారాబాద్ ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ..




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..కాశ్మీర్ ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను శిక్షించడంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరం అండగా ఉంటామని వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మరియు వికారాబాద్ ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అధ్యక్షులు చిగుళ్లపల్లి రమేష్ కుమార్ అన్నారు. కాశ్మీర్ లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ శనివారం సాయంత్రం వికారాబాద్ ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని న్యూ గంజ్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నుండి బసవేశ్వర స్వామి విగ్రహం వరకు జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వికారాబాద్ పట్టణంలోని వ్యాపారస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖరీదైన బాటిళ్లలో చీప్ లిక్కర్

## ట్రూప్స్ బార్ అండ్ రెస్టారెంట్‌లో కల్తీ దందా

**- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఆబ్కారీ అధికారులు**

**- నిర్వాహకులపై కేసు నమోదు..షోకాజ్ నోటీసులు**

**- 1.48 లక్షల విలువైన 75 కల్తీ మద్యం బాటిళ్లు సీజ్**

**- బార్ లైసెన్స్ సైతం రెన్యువల్ చేయించుకోని వైనం**

**- 'ట్రూప్స్ బార్' యూత్ కాంగ్రెస్ నేతదిగా ప్రచారం**



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ప్రభుత్వ మద్యం డిపోల నుంచి మద్యం తీసుకోకుండా బార్‌ను ఎలా నిర్వహిస్తున్నారనే అనుమానంతో రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ తన బృందంతో కలిసి గురువారం రాత్రి అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో ఉన్న ట్రూప్స్ బార్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఖరీదైన మద్యం బాటిళ్లలో చౌక ధర కలిగిన మద్యాన్ని కలుపుతున్న కూకట్‌పల్లికి చెందిన సత్యనారాయణ, పునీత్ పట్నాయక్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

నిర్వాహకులు ప్రభుత్వానికి లైసెన్స్ ఫీజు చెల్లించకపోవడమే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని వైన్ షాపుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అంతే కాకుండా ఖరీదైన మద్యం బాటిళ్ల సీల్‌ను అనుమానం రాకుండా తీసి, అందులో నుంచి సగం మద్యాన్ని మరో సీసాలోకి నింపి, ఆ సగం సీసాలో నీరు, చౌక ధర గల మద్యాన్ని నింపుతున్నట్లు విచారణలో నిందితులు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో రూ.1.48 లక్షల విలువైన 75 కల్తీ మద్యం బాటిళ్లు, 55 ఖాళీ మద్యం సీసాలను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం బార్ యజమాని ఉదయ్‌కుమార్‌రెడ్డి, కల్తీ మద్యం తయారు చేసిన మేనేజర్ సత్యనారాయణ, బార్ ఉద్యోగి పునీత్ పట్నాయక్‌లపై కేసు నమోదు చేసి, షోకాజ్ నోటీసు జారీచేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. కాగా, 'ట్రూప్స్ బార్'కు సంబంధించిన లైసెన్స్‌ను నిర్వాహకులు రెన్యువల్ సైతం చేయించుకోలేదు. అంతేకాకుండా మద్యం డిపోల నుంచి మద్యాన్ని కూడా తీసుకోకుండానే బార్‌ను మాత్రం నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా బార్ లైసెన్స్‌ను రెన్యువల్ చేయించకపోవడమే కాకుండా కల్తీ మద్యం దందా నిర్వహిస్తున్న ట్రూప్స్ బార్ అండ్ రెస్టారెంట్ ఓ యూత్ కాంగ్రెస్ నాయకుడిదిగా ప్రచారం జరుగుతోంది.

## హయత్‌నగర్‌లో భారీ అగ్నిప్రమాదం.. 30 గుడిసెలకు పైగా దగ్ధం



సత్యమేవ జయతే - రంగారెడ్డి

రంగారెడ్డి : హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రావి నారాయణరెడ్డి కాలనీ సమీపంలో మంటలు ఎగిసిపడుతున్నాయి. కాలనీ సమీపంలో పేదలు వేసుకున్న గుడిసెల్లో అగ్నికీలలు ఎగిసిపడుతున్నాయి. మంటలు వ్యాపించి ఇప్పటికే 30కి పైగా గుడిసెలు దగ్ధమయ్యాయి. కొన్ని గుడిసెల్లో గ్యాస్ సిలిండర్లు పేలడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రేపటిలోగా వెళ్లిపోండి.. నలుగురు పాక్ పౌరులకు హైదరాబాద్ పోలీసుల నోటీసులు

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటున్న నలుగురికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని వారిని హెచ్చరించారు. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఈ మేరకు నోటీసులు ఇచ్చారు. పహల్గామ్‌లో టెర్రరిస్టుల దాడి నేపథ్యంలో వివిధ వీసాలతో భారత్‌లో ఉంటున్న పాకిస్థానీయులను పంపించేయాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థాన్ దేశస్తులు ఉన్నారని గుర్తించారు. వారిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసాలతో ఉన్న వారికి ఇవాళ హైదరాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చారు.

## బ్లడ్ క్యాన్సర్ ఎలా వస్తుంది..? లక్షణాలు ఏమిటి..? ఏమేం చికిత్సలు చేస్తారు..?




సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడి ఏటా ఎన్నో కోట్ల మంది చనిపోతున్నారు. క్యాన్సర్‌ను ఆరంభ దశలో గుర్తించలేకపోతున్నారు. దీంతో క్యాన్సర్ ముదిరి చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే క్యాన్సర్‌లో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో బ్లడ్ క్యాన్సర్ కూడా ఒకటి. దీన్నే లుకేమియా, లింఫోమా, మైలోమా అని పలు రకాల పేర్లతో పిలుస్తారు. క్యాన్సర్లు ఏర్పడే భాగం, కణాలు వృద్ధి చెందే తీరును బట్టి బ్లడ్ క్యాన్సర్‌ను ఇలా విభజించారు. అయితే బ్లడ్ క్యాన్సర్ వచ్చేందుకు పలు కారణాలు ఉంటాయి. జన్యు సంబంధ లోపాల వల్ల బ్లడ్ క్యాన్సర్ వస్తుంది. కొందరికి పుట్టుకతోనే జన్యు లోపాలు ఏర్పడుతుంటాయి. ఇవి బ్లడ్ క్యాన్సర్‌కు దారి తీస్తాయి. అలాగే కుటుంబంలో ఎవరికైనా ఈ తరహా క్యాన్సర్ ఉంటే వారి పిల్లలకు లేదా ముందు తరాల వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

కారణాలు..

ఇక ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అయితే క్యాన్సర్ ఎలా వస్తుంది.. అన్న కారణాలను మాత్రం ఇప్పటికీ పరిశోధకులు సరిగ్గా చెప్పలేకపోతున్నారు. కానీ క్యాన్సర్ వచ్చిందంటే మన శరీరం మనకు ముందస్తుగానే పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. అవేమిటంటే.. ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గిపోవడం క్యాన్సర్ ప్రధాన లక్షణాల్లో ఒకటి. ఎలాంటి డైట్ లేదా మెడిసిన్‌ను వాడకపోయినా ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గుతుంటే దాన్ని క్యాన్సర్ లక్షణంగా అనుమానించాలి. అలాగే రాత్రి పూట నిద్ర సరిగ్గానే తగినన్ని గంటలపాటు పోయినా కూడా ఉదయం లేవగానే తీవ్రమైన అలసట, నీరసం ఉంటున్నా వాటిని కూడా క్యాన్సర్ లక్షణాలుగానే అనుమానించాలి.

లక్షణాలు..

కొందరికి చిన్న పనిచేసినా విపరీతమైన అలసట వస్తుంది. నీరసం కూడా ఉంటుంది. ఇలా తరచూ జరుగుతుంటే దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాలి. అలాగే క్యాన్సర్ ఉన్నవారిలో తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తగ్గడమే ఇందుకు కారణం. తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తూ అవి తగ్గకపోతుంటే దాన్ని కూడా క్యాన్సర్‌గా భావించాలి. అలాగే బ్లడ్ క్యాన్సర్ ఉన్నవారిలో చాలా సులభంగా రక్త స్రావం అవుతుంది. తరచూ ముక్కు లేదా నోరు నుంచి రక్తం పడుతుంది. చిన్న గాయం అయినా కూడా రక్తస్రావం అధికంగా జరుగుతుంది. ఈ లక్షణాలు ఉంటే అది కచ్చితంగా బ్లడ్ క్యాన్సర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే క్యాన్సర్ ఉన్నవారికి రాత్రి పూట విపరీతంగా చెమటలు పడుతుంటాయి. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. శరీరంలో ఆయా భాగాల్లో వాపులు, నొప్పులు వస్తుంటాయి. జ్వరం కూడా ఎక్కువగానే ఉంటుంది.

జాగ్రత్త అవసరం..

ఈ లక్షణాలు ఎవరిలో అయినా కనిపిస్తుంటే దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. ఒక వేళ క్యాన్సర్ ఉన్నట్లు తేలితే ముందుగానే చికిత్స తీసుకుని ప్రాణాలను నిలబెట్టుకోవచ్చు. క్యాన్సర్‌ను ఆరంభ దశలో గుర్తిస్తే చికిత్స తీసుకోవడం, దాన్ని నయం చేసుకోవడం, మళ్లీ రాకుండా చూసుకోవడం చాలా సులభతరం అవుతుంది. దీంతో ప్రాణాపాయం రాకుండా అడ్డుకోవచ్చు. క్యాన్సర్ కు గాను వైద్యులు వివిధ రకాల చికిత్సలను అందిస్తుంటారు. కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యూనో థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ థెరపీ, యాక్టివ్ మానిటరింగ్, సర్జరీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. డాక్టర్లు క్యాన్సర్ తీవ్రతను బట్టి భిన్న రకాల చికిత్సలను అందిస్తారు. క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే మాత్రం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో ప్రాణాలను కాపాడుకోవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## శరీరం హైడ్రేట్‌గా ఉండాలంటే కొబ్బరి నీళ్లు తీసుకోవడం తప్పనిసరా..?



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

వేసవి వస్తుందంటేనే భయమైతుంది. మండే ఎండలను తలుచుకుంటే వామ్మో అనిపిస్తుంది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దాంతో బాడీని హైడ్రేట్‌గా ఉంచుకోవడం కోసం రకరకాల ప్రయాసలు పడాల్సి వస్తుంది. కొబ్బరి బోండాలు, చెరుకు రసం, నిమ్మ రసం, వాటర్ మిలన్ లాంటి వాటిని ఆశ్రయిస్తుంటారు. ముఖ్యంగా కొబ్బరి బొండాలపై ఎక్కువగా ఆధారపడుతారు. దాంతో వేసవి వచ్చిందంటే కొబ్బరి బోండాల ధరలు అమాంతం పెరిగిపోతాయి. అయితే వాస్తవానికి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో కొబ్బరి నీరు దివ్య ఔషధం ఏమీ కాదని, తరచూ మంచి నీళ్లు తాగితే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. రోజూ అరటిపండు తిని నీళ్లు తాగితే బాడీ డీహైడ్రేట్ అయ్యే ప్రమాదమే ఉండదని అంటున్నారు.

చాలామంది వేసవిలో కొబ్బరి నీళ్లు తాగకపోతే వేడి చేస్తుందని, ముక్కు నుంచి రక్తం కారుతుందని చెబుతుంటారు. కానీ అది వాస్తవం కాదు. అలాంటి సమస్య ఉంటే ఈఎన్‌టీ వైద్యుడిని సంప్రదించాలే గానీ కొబ్బరినీరు తగ్గిస్తుందని అపోహ పడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే చాలామంది మూత్రపిండాల్లో రాళ్లను నివారించడానికి కొబ్బరి నీరే మంచిదనుకుంటారు. అది కూడా సరైనది కాదు. ఎందుకంటే కొబ్బరినీటిలో పోషకాలు ఉన్నాయికానీ వాటికి మూత్రపిండాల్లో రాళ్లను తగ్గించేంత శక్తి అయితే ఉండదని నిపుణులు చెబుతున్నారు. కేవలం వడదెబ్బ తగిలినప్పుడు మాత్రమే కొబ్బరి నీరు తాగితే తక్షణం శక్తిని ఇస్తుందంటున్నారు. ముఖ్యంగా విరేచనాలు, మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడుతున్నవారికి అలసట బారిన పడకుండా ఉండేలా వైద్యులు నీళ్లకు బదులుగా కొబ్బరి బోండాలను సూచిస్తారని నిపుణులు చెబుతున్నారు. అంతేతప్ప ఆ సమస్యలకు కొబ్బరి నీళ్లు ఔషధం ఏమాత్రం కాదని అంటున్నారు. ఒకవేళ కొబ్బరి బోండాలు సరసమైన ధరల్లో దొరికితే కొనుక్కుని తాగడంతో నష్టమేం లేదని, కానీ కొబ్బరి నీళ్లను ఒక దివ్య ఔషధంగా భావించి ధర ఎంతైనా వెచ్చించడం అనవసరమని చెబుతున్నారు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# నగరంలో పాకిస్థానీయులు

**సిటీలో కట్టుదిట్టమైన పోలీసు భద్రత**

**- పాకిస్థానీయుల వివరాలపై కేంద్రం ఆరా**

**- వెనక్కి పంపాలంటూ హోం మంత్రి అమిత్‌షా ఆదేశాలు**

**- సిటీలో పోలీసుల స్పెషల్ వెరిఫికేషన్ డ్రైవ్**

**- గడువు ముగిసిన తర్వాత ఉంటే కఠిన చర్యలు**



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో సిటీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. సున్నిత ప్రాంతాలపై దృష్టి పెట్టడంతో పాటు హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపడంపై కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చిన కారణంగా వారి వివరాలపై ఆరాతీస్తున్నారు. ఇప్పటివరకు ఎస్‌బీలో రిజిస్టర్ చేసుకున్నవారెందరు, ప్రస్తుతం అనధికారికంగా ఎంతమంది ఇక్కడ నివాసముంటున్నారు. అసలు వారు చేస్తున్న పనులేంటనే విషయాలపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పాతబస్తీలోని పలుప్రాంతాల్లో తమ ఇన్‌ఫార్మర్లను అడిగితెలుసుకుంటున్నారు. ప్రస్తుతం నగరంలో రెండు ప్రధాన కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో అడుగడుగునా కట్టుదిట్టమైన భద్రత కూడా ఏర్పాటు చేశారు.

మరోవైపు కేంద్రం అన్ని రాష్ట్రాలలో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. ఈ మేరకు ముందుగా స్థానికంగా ఉంటున్న పాకిస్తానీయులను గుర్తించి వారి వివరాలను కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద ఎవరైనా ఉంటే 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంది.

పోలీసుల స్పెషల్ వెరిఫికేషన్ డ్రైవ్..

భారత్‌తో పాకిస్తాన్ సంబంధాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. దేశంలో ఉన్న పాకిస్తానీయులను బయటకు పంపడానికి కేంద్రం సిద్ధమైంది. ఈమేరకు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో పాకిస్తానీయుల వివరాల సేకరణలో ఇంటిలిజెన్స్ పోలీసులు నిమగ్నమయ్యారు. హైదరాబాద్‌కు వచ్చే అన్ని దేశాల వాళ్లు తమ వివరాలను శంషాబాద్‌లోని మామిడిపల్లి వద్దనున్న ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలి. పాక్, బంగ్లా దేశీయులు మాత్రం పాతబస్తీలోని పురానాహవేలిలో ఎస్‌బీ ఆధీనంలో ఉన్న పాక్, బంగ్లా కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఈ విభాగంలో ఇప్పటివరకు 208 మంది పాకిస్తానీయులు రిజిస్టరై ఉన్నారు.

ఇందులో లాంగ్‌టర్మ్ వీసా కలిగినవాళ్లు 156 మంది ఉన్నారు. ఇక్కడి వారిని వివాహం చేసుకున్న వారితో పాటు వారి రక్త సంబంధీకులకు ఈ వీసాలు జారీ చేస్తూ ఉంటారు. మరో 13 మంది విజిట్, బిజినెస్ వీసాలు(షార్ట్ టర్మ్)వీసాలు కలిగి ఉండగా, మిగతావన్నీ మెడికల్ వీసాలని పోలీసులు చెబుతున్నారు. నగరంలోని పాకిస్థానీల్లో సార్క్ వీసా కలిగిన వాళ్లెవరూ లేరని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో నగరంలోని పాకిస్తానీయులు ఎక్కువగా నివసిస్తున్న పాతబస్తీ ప్రాంతంలో పోలీసులు స్పెషల్ వెరిఫికేషన్ డ్రైవ్ చేపట్టారు. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా ఇంకా ఎంతమంది అక్రమంగా హైదరాబాద్‌లో ఉన్నారనే దిశగా పోలీసుల డ్రైవ్ జరుగుతోంది.

మరికొందరు బిజినెస్, మెడికల్ వీసాలపై వచ్చి ఇక్కడే ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు తయారు చేసుకుని తమ ఐడెంటీని మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని వారి విషయంలో కూడా పోలీసులు సీరియస్‌గా తీసుకుంటున్నారు. నగరంలో ఉన్న పాకిస్తానీల్లో ప్రస్తుతం ఎంత మంది హైదరాబాద్ లో ఉన్నారు.. ఎవరెవరు పాకిస్తాన్‌కు రిటర్న్ వెళ్లారనే వివరాలను ఇమ్మిగ్రేషన్ నుంచి పోలీసులు తీసుకుంటున్నారు. మరి ఇప్పటివరకు ఎంతమంది వెళ్లారనేది మాత్రం ఖచ్చితమైన వివరాలు ఇంకా పోలీసులకు అందలేదు.

మరోవైపు కేంద్రం చాలా సీరియస్‌గా సిటీలో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపాలని ఆదేశాలు జారీ చేయడంతో వారి లో కొందరు ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. పాతబస్తీలోని పలుప్రాంతాల్లో ఈ విధంగా తలదాచుకున్నవారి వివరాలు సేకరిస్తూనే వారిని బలవంతంగా తిరిగి వెన క్కు పంపడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. గడువు ముగిసిన తర్వాత ఎవరైనా ఉన్నట్లుగా తేలితే వారిని, వారికి ఆశ్రయమిచ్చిన వారిపై కఠినచర్యలు తప్పవని, ఇది దేశభద్రతకు సంబంధించిన అంశమని పోలీసులు హెచ్చరించారు.

పోలీస్ నిఘాలో భాగ్యనగరం..!

పహల్గాం ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో సిటీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హెచ్ఐసీసీలో శుక్ర, శనివారాల్లో భారత్ సమ్మిట్, వచ్చేనెల 7 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చే వారంతా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న హోటల్స్‌లో బసచేయనున్నారు. దేశంలో టెర్రరిస్ట్ హిట్ లిస్ట్‌లో ఉండే నగరాల్లో హైదరాబాద్ ఒకటి కావడంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నారు.

నిఘావర్గాలు ఎప్పటికప్పుడు హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లతో కోఆర్డినేట్ చేసుకుంటూ తాజా పరిణామాలను, సిటీలో జరుగుతున్న వ్యవహారాలను ప్రత్యేకించి సున్నితమైన ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. నగరంలో అనుమానిత, సున్నిత, సమస్యాత్మక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక కార్యక్రమా లు, జాతీయ, అంతర్జాతీయ అతిథుల రాక సందర్భంగా తనిఖీలు కూడా ముమ్మ రం చేశారు. ఉగ్రవాద దాడులు ఎక్కడ జరిగినా హైదరాబాద్ మూలాలకు లింక్ ఉండే అవకాశముంటుందని,అందుకోసమే దేశంలో ప్రధా న నగరాల్లో ఒకటిగా హైదరాబాద్‌లో ఇటువంటి సమస్యలు తలెత్తినప్పుడు హైఅలర్ట్ ప్రకటించి భద్రత పెంచుతామని ఒక పోలీస్ అధికారి తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా మక్కామసీదులో ముస్లింలు నల్ల రిబ్బన్లు దరించి ప్రత్యే క ప్రార్థనలు చేశారు. ఉగ్రవాద దాడిపై ఎంఐ ఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ పిలుపుతో పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. ప్రార్థనల అనంతరం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఎడిటోరియల్

# ప్రమాద ఘంటికలు

మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతంలో అన్నదాతల ఆత్మహత్యలు గత ఏడాది తొలి మూడు నెలలతో పోల్చితే ఈ సంవత్సరం అదే కాలంలో 32 శాతం పెరిగాయన్న వార్త ప్రమాద ఘంటికల్ని మోగిస్తోంది. మరాఠ్వాడా ప్రాంతంలోని 8 జిల్లాల్లో ఈ ఏడాది జనవరి నుంచి మార్చి మధ్య 269 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అధికారిక నివేదిక ప్రకారం.. గతేడాది ఇదే కాలంలో 204 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో పోలిస్తే ఈ సారి రైతన్నల ఆత్మహత్యలు 32 శాతం పెరగడం ఆందోళనకరం. బీడ్ జిల్లాలో ఈ కేసులు అత్యధికంగా పెరిగాయి. 2024 మొదటి మూడు నెలల్లో 44 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా ఆ సంఖ్య 2025లో 71 కి పెరిగింది. అంటే 61.36 శాతం పెరిగిందన్నమాట! అన్నదాతల ఆత్మహత్యలకు పంటలు దెబ్బతినడం, పండిన చోట కూడా ధరలు గిట్టుబాటు కాక వెరసి ఆర్థిక ఇబ్బందులే కారణమని వార్తా కథనాలు వెల్లడిస్తున్నాయి. కాబట్టి డబుల్ ఇంజన్ సర్కారుగా గొప్పలు చెప్పుకొనే మహాయుతి పాలన అక్కడి రైతులను తీవ్ర కష్టాల్లోకి నెడుతున్నదని స్పష్టమవుతోంది. ఓట్ల కోసం 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం మోసపూరితం. పంట రుణాల మాఫీకి వెంటనే చర్యలు చేపట్టాలన్న రైతాంగ ఆందోళనలు, వాటికి ప్రతిపక్షాల మద్దతు పెరుగడంతో మరాఠ్వాడా రగిలిపోతోంది.

మహారాష్ట్రలో నేడు నెలకొన్న దుస్థితి రేపు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తలెత్తే ప్రమాదం పొంచివుంది. గడచిన ఖరీఫ్‌లో రాష్ట్రంలోని 466 మండలాల్లో డ్రైస్పెల్ (బెట్ట) పరిస్థితులు నెలకొనగా ప్రభుత్వం కేవలం 54 మండలాలనే కరువు గా ప్రకటించింది. అనావృష్టి, కాల్వ చివరలకు సాగు నీరందక రాష్ట్రంలోని దాదాపు మూడింట రెండు వంతుల భూభాగంలో పంటలు పూర్తిగా నాశనం కావడమో దెబ్బతినడమో జరిగింది. పులి మీద పుట్రలా తుఫాను, వరద నష్టాలు. వీటన్నిటితో పంట నష్టం సంభవించగా ఆమాత్రం పండిన పంటలకు సైతం గిట్టుబాటు ధర లేని పరిస్థితి. 2023-24 సీజన్ తో పోల్చితే 2024-25 ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు, డబ్బు చెల్లింపు మెరుగు పడినా తాజా రబీలో ఆ పరిస్థితి కనిపించడంలేదు. వ్యాపార పంటల్లో ముఖ్యమైన మిర్చి కొనుగోళ్లు, ధర గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకుంటాయని ఘనంగా చెప్పారేతప్ప ఇంకా ఏ రైతుకూ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. అసలు ఆ స్కీమ్‌కి సంబంధించిన నిర్దిష్ట మార్గదర్శకాలు కూడా ఇప్పటికీ విడుదల చేయకపోవడం పాలకుల చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. మిగిలిన పంటల ధరలు కూడా రైతుకు సానుకూలంగా లేవు.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే ప్రమాద తీవ్రత అర్థం అవుతుంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో రైతులు, కౌలు రైతులు పంట నష్టాలు, అప్పుల భారాన్ని తట్టుకోలేక తనువు చాలిస్తున్న వార్తలు వస్తున్నాయి. విషాదకరమైన ఈ పరిణామం రానున్న రోజుల్లో మరింత పెరిగే ప్రమాదమూ ఉంది. కరువు ప్రకటించిన మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదివే పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడతామని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. అది కూడా ఒక న్యాయవాది వేసిన పిల్ మూలంగా వచ్చిన ప్రకటనేతప్ప తనంతట తానుగా చేసింది కాదు. కరువు, వరద బాధిత రైతాంగానికి పంటల బీమా పరిహారం గానీ ఇన్‌పుట్ సబ్సిడీ కానీ చెల్లించలేదు. ఇక కేంద్రం నుండి రావలసిన వరద, తుఫాను సహాయం కూడా అంతంత మాత్రమే! అంతో ఇంతో సహాయకారిగా వున్న 'ఉపాధి' పనుల కల్పన కూడా మందగించింది. పైపెచ్చు అందులో వేతన భాగం తగ్గి, మెటీరియల్ భాగాన్ని పెంచడంవల్ల ఆపన్నులకు పనులు లభించడం లేదు. చేసిన పనులకూ దినసరి వేతనం గత ఏడాదితో పోల్చితే 52 రూపాయలు తగ్గడం దారుణమైన విషయం. వేతన బకాయిలు షరా మామూలే! రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని గ్రామీణ ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం తనకు తాను పూనుకోకపోతే ప్రజా సంఘాలు ఉద్యమాల ముల్లుగర్రతో పొడవాలి. లేకపోతే రాష్ట్రంలోని వెనుకబడిన కరువు పీడిత ప్రాంతాల్లో మరాఠ్వాడా లాంటి దుస్థితి నెలకొనే ప్రమాదముంది!

# మానవత్వానికి మాయని మచ్చ



కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమానవీయమైనది. మానవత్వమే తలదించుకునే విధంగా ఆ హత్యాకాండ జరిగింది. అందులో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టాన్ని, వ్యక్తులుగా, సంస్థలుగా, ప్రభుత్వాలుగా ఎవ్వరం భర్తీ చేయలేం. ఇటీవల జరిగిన ఘటనల కన్నా ఇది కోట్లాది మందిని కలవరపరిచింది. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులకు జరిగిన ఈ ఘోర అనుభవాన్ని ఎవ్వరూ జీర్ణించుకోలేకపోతున్నారు. అన్ని రాజకీయ పార్టీలు దీనిని ముక్తకంఠంతో ఖండించాయి. ఇతర ప్రజా సంస్థలు, సంఘాలు, వ్యక్తులు అందరూ ఈ నరమేధాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్)ను, దానికి సహకారం అందించారని భావించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదనుకుంటున్న పాకిస్థాన్‌ను లక్ష్యంగా చేసుకొని చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్ష్యంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే. ప్రజల నిరసన, ప్రభుత్వ తీవ్ర నిర్ణయాలు, రాజకీయ ఏకాభిప్రాయం అన్ని కూడా అనుకూలంగానే. అయితే వీటన్నింటికి తోడుగా కశ్మీర్ ప్రజల్లో పెల్లుబుకిన నిరసన, హత్యాకాండపట్ల వాళ్ల ఆవేదన భారత ప్రభుత్వానికి ఎంతో నైతికంగా గొప్ప విజయం. కశ్మీర్‌లోని చాలా చోట్ల ప్రజలు వీధుల్లోకి వచ్చి, ఇది ఒక మతం మీద జరిగిన దాడి కాదని, మానవత్వం మీద జరిగిన దురాగతంగా ప్రకటించారు. నేను చూసిన కొన్ని మీడియాల్లో ముఖ్యంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో మాట్లాడిన మాటలు, నిరసన తెలిపిన తీరు ఉగ్రవాదులకు చెంపపెట్టుగా భావించాలి. శాంతి కావాలి, కశ్మీర్‌లు భారత్ వైపే, మాకు టెర్రరిజం వద్దు అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు గత కొంత కాలంగా కశ్మీర్ ప్రజల్లో ఉన్న భావాలను బయటపెట్టాయి. కశ్మీర్ ప్రజలు అటు టెర్రరిస్టులతో, ఇటు సైన్యంతో చాలా ఇబ్బందులు పడ్డారు. కానీ ఈ రోజు వాళ్లు భారత్ వైపే అని ప్రకటించి తమ మార్గాన్ని చాటుకున్నారు. గత ఇరవైఐదు ఏళ్లలో అధికారిక లెక్కల ప్రకారం 2000 నుంచి 2025 మార్చి వరకు దాదాపు 22,415 మంది మరణించినట్టు తెలుస్తున్నది. ఇందులో సాధారణ పౌరులు 4980 మంది, సైనిక బలగాల నుంచి 3623 మంది, ఉగ్రవాదులు, చొరబాటుదారులుగా భావించిన వాళ్లు 13,390 మంది, వివరాలు తెలియని వాళ్లు 422 మంది వున్నారు. ఇందులో ఎక్కువ మంది అంటే సైనిక బలగాలు మినహాయించి మిగతావాళ్లంతా కశ్మీరీలే. ఎన్నో కుటుంబాలు ఎందరినో కోల్పోయాయి. ఇదంతా కశ్మీరీల మెదళ్లను తొలుస్తున్నది.గత కొంతకాలంగా కొంత ప్రశాంత వాతావరణం ఏర్పడింది. 2018 సంవత్సరంలో 228 ఉగ్రవాద దాడులు జరగగా, 2023లో అది 46కు తగ్గింది. పర్యాటకుల సంఖ్య కూడా బాగా పెరిగింది. 2020లో 34 లక్షల మంది పర్యాటకులు కశ్మీర్‌కు రాగా, 2023లో అది 2 కోట్ల 35 లక్షలకు పెరిగింది. ప్రస్తుత సంవత్సరం కేవలం 26 రోజుల్లోనే 8 లక్షల 14 వేల మంది తులిప్ గార్డెన్‌ను సందర్శించారు. కశ్మీర్ పర్యాటక రంగం అక్కడి ప్రజలకు ప్రధాన జీవనాధారం. పదిహేను వేల హౌస్ బోట్స్ ఉన్నాయి. మూడు వేలకు పైగా హోటల్ గదులున్నాయి. లెక్కలేనన్ని వాహనాలు, వేలాది టూర్ గైడ్స్, ఇతర చిన్నచిన్న దుకాణాలు పర్యాటకం మీద ఆధారపడి జీవిస్తున్నారు. నిరుద్యోగం రేటు కూడా తగ్గింది. 2019 20లో నిరుద్యోగ రేటు 6.7 శాతం ఉండగా, 2023 24 లో అది 6.1కు పడిపోయింది. అయితే పహల్గాం దాడి తర్వాత దాదాపు 62 శాతం కుటుంబాలు కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నాయి. ఇది కశ్మీర్ ప్రజల మీద తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశముంది. అయితే టివి చానెళ్లలో మాట్లాడిన వాళ్లలో పర్యాటక రంగం గురించి మాట్లాడిన వాళ్లు ఉన్నారు. అయితే దానికి సంబంధం లేకుండా ఒక మానవత దృక్పథం మేరకు ఈ దాడిని ఖండిస్తున్నామని అన్న వాళ్లు కూడా ఉన్నారు.కశ్మీర్ సమస్య ఈనాటిది కాదు. దీని మీద వందల పుస్తకాలు వచ్చాయి. ఎంతో మంది నివేదికలు రూపొందించారు. ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేశాయి. కాని సమస్య కొలిక్కి రాలేదు. దీనికి కారణం పరిస్థితులే. కానీ ఈ రోజు పరిస్థితులు మారాయి. ముఖ్యంగా కశ్మీర్ ప్రజల్లో గతంలో పాకిస్తాన్‌తో ఉన్న స్నేహ దృక్పథం ఇప్పుడు పూర్తిగా పోయినట్టు కనిపిస్తున్నది.కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని తీసివేసిన తర్వాత కేంద్రం పట్ల కశ్మీర్‌లో వ్యతిరేకత పెరిగిన మాట వాస్తవం. అది గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వ్యక్తమైంది. అయితే ఇప్పుడు వివాదాన్ని కశ్మీరీలు ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. నిన్న, మొన్న టివి చానళ్లలో మాట్లాడిన యువకులు, యువతులు కూడా దీనిని ప్రస్తావించి, దీనిని మేము ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఆలోచిస్తామని చెప్పడం మంచి పరిణామం. అదే విధంగా భారతదేశంలోనే తాము భాగమని, పర్యాటక రంగం ద్వారా తాము జీవిస్తున్నామని, అది కూడా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజల సహకారంతో తాము ఇక్కడ మనుగడ సాగిస్తున్నామని ప్రకటించడం కూడా ఆహ్వానించదగిందే.అయితే ఇక్కడే ప్రభుత్వాలు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం చాలా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని నిపుణులు, దౌత్యవేత్తలు భావిస్తున్నారు. అమెరికాలోని పిట్స్‌బర్గ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సంజయ్ కౌల్ ఈ విషయమై చాలా వివరమైన వ్యాసం రాశారు. భారతదేశం ఈ విషయంలో దృఢమైన వైఖరిని కలిగి ఉండాలి. రక్షణపరమైన చర్యలు చేపడుతూనే, విద్యా విధానంలో సమూలమైన మార్పులు, మతపరమైన సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి. అదే విధంగా ప్రజల అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి వేదికలు, అవకాశాలు కల్పించాలి' అంటూ తన స్పష్టమైన వైఖరిని వెల్లడించారు.ఇందులో మొదటి అంశాన్ని కేంద్రప్రభుత్వం చాలా తీవ్రంగానే తీసుకుంటున్నది. అనివార్యమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. మిగతా విషయాలను ప్రస్తుతం కాకపోయినా పరిస్థితులు చల్లబడిన తర్వాత ప్రభుత్వం అక్కడి ప్రజల మనసులను గెలుచుకోవడానికి ప్రయత్నిస్తుందని భావించవచ్చు. ముఖ్యంగా యువతలో నెలకొన్న నిరుద్యోగం, నైరాశ్యం గురించి ఆలోచించి పథకాలు రచించాలి.అందులోనే సంజయ్ కౌల్ మరొక విషయాన్ని చెప్పారు. ఇప్పటి వరకు కశ్మీరీ యువతకు బయటి ప్రపంచం గురించిన అవగాహన లేదు. చాలా మంది ఉగ్రవాదుల ఉబిలోకి వెళ్లి ఉన్మాదంతో విచక్షణను కోల్పోయినట్టు ఆయన తెలిపారు. అందుకే జీవితం పట్ల భరోసా, భవిష్యత్ మీద ఆశ కల్పిస్తే సరైన మార్గంలో యువత పయనించి శాంతి మార్గంలోకి వచ్చే అవకాశముంటుంది.అదే విధంగా, కశ్మీరీలకు కూడా సంజయ్ కౌల్ ఒక సూచన చేశారు. ఇప్పటి వరకు దీటలో ఉన్న కశ్మీరీలకు ఇది ఒక చెడు అనుభవం. ఇప్పటికైనా ప్రపంచ గమనాన్ని అర్థం చేసుకొని శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో జీవించడానికి ముందుకు రావాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపట్ల నాకు ఏకీభావం ఉంది. అంతేకాకుండా ఆశాభావం కూడా ఉంది. ప్రభుత్వం ఒక వైపు ఉగ్రవాదాన్ని, పాకిస్తాన్ కుటిలత్వాన్ని ఎండగడుతూనే, రెండో వైపు ప్రజల్లో ప్రస్తుతం వచ్చిన మార్పుకు అనుగుణంగా చర్యలు చేపట్టి విద్య, ఉద్యోగం, సంక్షేమ పథకాలను మరింత వేగవంతం చేస్తే ఎప్పుడూ కూడా రక్తపాతం వైపు వెళ్లే అవకాశం ఉండదు.ఇటీవల కశ్మీరీ యువతీ యువకుల్లో అన్ని ప్రాంతాల వాళ్లలాగా ప్రశాంత జీవనం గడపాలనే కోరిక బలంగా ఉన్నట్టు కనిపిస్తున్నది. అటు ప్రభుత్వం, ఇటు కశ్మీరీ ప్రజలు శాంతి కోసం, ప్రజాస్వామ్యం కోసం అంతిమంగా దేశ సమగ్రత కోసం తమ తమ పరిధుల్లో సానుకూలంగా వ్యవహరిస్తే ఇటువంటి ఘోరాలలో ఇదే చివరిది కావచ్చు. దీనికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాలి.

# మేథో సంపత్తితోనే ఆర్థిక ప్రగతి



మేథో సంపత్తి హక్కులు (ఐపిఆర్) అనేది ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మక రచనలు, వాణిజ్యంలో ఉపయోగించే చిహ్నాలు వంటి సృష్టిని రక్షించే చట్టపరమైన హక్కులు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణ- ఆధారిత వృద్ధివైపు మారుతున్నందున మేథో సంపత్తి హక్కులు గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి. ఈ హక్కులు ఆవిష్కర్తలు తమ పనిని ఎలా ఉపయోగించాలో నియంత్రించడానికి ప్రయోజనం పొందడానికి సహాయం చేస్తాయి. ఈ హక్కుల ప్రధాన రకాల్లో పేటెంట్లు, కాపీరైట్లు, ట్రేడ్‌మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక డిజైన్లు, భౌగోళిక సూచికలు ఉన్నాయి. ఈ హక్కులు సృష్టికర్తలకు ఒక నిర్దిష్ట కాలానికి వారి సృష్టిపై ప్రత్యేక నియంత్రణను ఇస్తాయి. ప్రపంచ మేథో సంపత్తి దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న 'పేటెంట్లు, కాపీరైట్, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్లు రోజువారీ జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. 2000లో ప్రపంచ మేథో సంపత్తి సంస్థ (డబ్లుఐపిఒ) ఏప్రిల్ 26ని ప్రపంచ మేథో సంపత్తి దినోత్సవంగా ఎంపిక చేసింది. ఈ 2025 సంవత్సర వేడుక మేథో సంపత్తి, సంగీతంపై దృష్టిపెడుతుంది. సంగీత పరిశ్రమలో హక్కులు, ఆవిష్కరణ విధానాలు సృష్టికర్తలు, వ్యవస్థాపకులు సంగీత పరిశ్రమకు తాజా ఆలోచనలను తీసుకురావడానికి, పాటల రచయితలు, స్వరకర్తలు, ప్రదర్శకుల పనిని రక్షించడానికి ఎలా శక్తినిస్తాయో అన్వేషించడం లక్ష్యంగా ఉన్నాయి. మేథో సంపత్తి వ్యవస్థలు, వ్యాపారాల సమాజానికి చట్టపరమైన రక్షణ, పోటీప్రయోజనం, ఆదాయ అవకాశాలు, పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణ, సృజనాత్మకతను ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధి. ప్రపంచ గుర్తింపు, విస్తరణ, వృత్తిగత గుర్తింపు మొదలైన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అంతర్జాతీయ మేథో సంపత్తి సూచికలో, యునైటెడ్ స్టేట్స్ 95.48% స్కోరుతో సూచికలో ముందుంది, తరువాత యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వాటి ఆర్థిక, విద్య, సాంకేతిక ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కొన్ని ముఖ్యకారణాల వల్ల ఎక్కువ మేథో సంపత్తి హక్కులను పొందడంలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వారి సంపత్తి హక్కుల (ఐపి) ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రపంచ మేథో సంపత్తి హక్కుల సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ వాణిజ్య మేథోసంపత్తి హక్కులు (టిఆర్ఐపిఎస్) ఒప్పందం ద్వారా ప్రపంచ మేథో సంపత్తి నియమాలపై విధాన ప్రభావంతోపాటు బలమైన పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డి) పెట్టుబడి, అధునాతన విద్య, ఆవిష్కరణ వ్యవస్థలు, బలమైన చట్టపరమైన %ఉ% మేథోసంపత్తి మౌలిక సదుపాయాలు, జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థ, వనరులు ప్రపంచ వ్యాపార వ్యూహం ఉన్నాయి. భారతదేశం పనితీరును చూసినపుడు, భారతదేశం 38.64% స్కోరుతో 42వ స్థానంలో స్థిరంగా ఉంది. ఇది స్థిరమైన మేథో సంపత్తి చట్టాన్ని సూచిస్తుంది. 64,480 దరఖాస్తులతో భారతదేశం పేటెంట్ దాఖలులో ప్రపంచవ్యాప్తంగా 6వ స్థానంలో ఉంది. ట్రేడ్‌మార్క్ దాఖలులో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానంలో ఉంది. గత సంవత్సరంతో పోల్చితే 6.1% పెరుగుదల. ఇది భారతదేశం బ్రాండ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో, భారత పేటెంట్ కార్యాలయం 1 లక్షకు పైగా పేటెంట్లను మంజూరు చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే గణనీయమైన పెరుగుదల. ఇప్పటికీ భారతదేశంలో మేథో సంపత్తి హక్కులు చారిత్రాత్మకంగా ఆర్థిక, చట్టపరమైన, విద్య, సాంస్కృతిక కారణాల వల్ల అభివృద్ధి చెందిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిలో సాపేక్షంగా తక్కువ శాతాన్ని పరిశోధన, అభివృద్ధిలో 0.7% పెట్టుబడిపెడుతుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 2-3%. భారతదేశంలో అగ్రశ్రేణి సంస్థలు (ఐఐటిలు, ఐఐఎస్‌సి వంటివి) ఉన్నప్పటికీ, ఆవిష్కరణ మేథోసంపత్తి హక్కులు అవగాహనా కోసం మొత్తం పర్యావరణ వ్యవస్థ అసమానంగా ఉంది. భారతదేశంలో మేథో సంపత్తి హక్కుల దాఖలు అమలు ప్రక్రియ సంక్లిష్టంగా, తక్కువ వనరులతో కూడుకున్నది. పేటెంట్ ఆమోదాల కోసం ఎక్కువసేపు వేచిఉండటం బలహీనమైన అమలు మేథో సంపత్తి హక్కుల దాఖలు చేయడానికి ప్రేరణను తగ్గిస్తుంది. మేథో సంపత్తి హక్కుల నమోదు ముఖ్యంగా పేటెంట్లు అంతర్జాతీయ దాఖలు ఖరీదైనది. విద్యార్థులు, నిపుణులలో కూడా మేథో సంపత్తి హక్కుల విలువ గురించి అవగాహన లేకపోవడం ఒక లోపమే. భారతదేశ ఆర్థిక వ్యవస్థ హైటెక్ ఉత్పత్తి ఆవిష్కరణల కంటే సేవల ద్వారా (ఐటి, అవుట్‌సోర్సింగ్ కన్సల్టింగ్ వంటివి) ఎక్కువగా నడపబడుతోంది. భారతదేశం దాని మేథో సంపత్తి విధానాలపై అంతర్జాతీయంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి విమర్శలను ఎదుర్కొంది. దేశంలో మేథోసంపత్తి పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 2016లో అన్ని మేథో సంపత్తి హక్కులను ఒకే దార్శనిక పత్రంలోకి చేర్చి, మేథోసంపత్తి హక్కుల చట్టాల అమలు, పర్యవేక్షణ సమీక్ష కోసం ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. స్టార్టప్‌లు తమ పేటెంట్, డిజైన్ లేదా ట్రేడ్‌మార్క్ అప్లికేషన్‌లను దాఖలు చేయడానికి, ప్రాసెస్ చేయడానికి 2016లో స్టార్టప్ మేథో సంపత్తి రక్షణ పథకం (ఎస్ఐపిపి) వంటి కొన్ని కీలక చర్యలు ప్రారంభించబడ్డాయి.నేషనల్ లా యూనివర్సిటీలు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు సహా 38 విశ్వవిద్యాలయాలలో మేథో సంపత్తి హక్కుల అధ్యయనం, విద్య, పరిశోధన, అవగాహనను ప్రోత్సహించడానికి డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) ఉన్నత విద్యా సంస్థలలో ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్లను నియమించింది. మేథోసంపత్తి హక్కుల రిజిస్ట్రేషన్/గ్రాంట్ ప్రక్రియలపై వినియోగదారులకు తక్షణ మద్దతు మార్గదర్శకత్వం అందించడానికి మేథోసంపత్తి హక్కుల సారథి చాట్‌బాట్ రూపొందించబడింది. భారతదేశంలో ప్రభావవంతమైన మేథో సంపత్తి హక్కుల అమలును గుర్తించడానికి ప్రోత్సహించడానికి 13 విభాగాలలో జాతీయ మేథో సంపత్తి అవార్డులను ఏటా ప్రదానం చేస్తారు. పేటెంట్ సమర్పణను సులభతరం చేయడానికి పేటెంట్ (సవరణ) నియమాలు, 2024 ను నోటిఫై చేశారు. మేథో సంపత్తి హక్కుల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి, స్టార్టప్‌లు తమ ఐపిని రక్షించుకోవడానికి ప్రోత్సహించడానికి ఫీజు రాయితీలు ఇవ్వబడ్డాయి. స్టార్టప్‌లు, చిన్న సంస్థలకు పేటెంట్లలో 80% వరకు, ట్రేడ్‌మార్క్‌లలో 50%, డిజైన్లలో 75% వరకు ఫీజు రాయితీ ఇవ్వబడుతోంది.


# గుండె లయ తప్పితే..?

బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది.

గుండెజబ్బులు అనగానే వెంటనే గుండెపోటు గుర్తుకొస్తుంది. కానీ గుండెపోటు సమస్య మాదిరిగానే గుండెజబ్బు కూడా ఉంటుంది. హృదయ స్పందనలో తేడాల వల్ల ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అనే సమస్య ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు ఎస్టేర్ ప్రైమ్ ఆస్పత్రి ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రఘు. బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది. కాబట్టి దీనిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రఘు సూచించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వ్యాధికి గల కారణాలు, నివారణోపాయాలను వివరించారు.

**ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటే?**

గుండె సాధారణంగా నిమిషానికి 72 సార్లు కొట్టుకుంటుంది. ఈ హృదయ స్పందన ఒక క్రమపద్ధతిలో ఉండాలి. రెండు హార్ట్ బీట్ల మధ్య గ్యాప్ ఎక్కువైనా, తక్కువైనా హృదయ స్పందనలో తేడా వస్తుంది. దాంతో గుండె మరింత వేగంగా కూడా కొట్టుకోవచ్చు. ఇలా హృదయ స్పందనల్లో ఏర్పడే అపసవ్యతలనే ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటారు. దీనివల్ల శరీరంలోని అవయవాలకు రక్తం సక్రమంగా సరఫరా కాదు. దాంతో రక్తం అంతా గుండె గదుల్లోనే పేరుకుపోతుంది. ఇలా నిల్వ కాబడిన రక్తాన్ని క్రమంగా గడ్డలుగా ఏర్పరుస్తుంది. ఈ రక్తం గడ్డలు గుండెకు మాత్రమే పరిమితం కాకుండా శరీరం అంతటా ప్రయాణిస్తాయి. ఇవి మెదడుకు సులువుగా వెళ్తాయి. అలా మెదడు రక్తనాళాల్లో ఈ గడ్డలు చేరినప్పుడు మెదడుకు రక్తసరఫరాలో అంతరాయం కలిగి బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. పక్షవాతం రావడానికి 40 నుంచి 50 శాతం ఏట్రియల్ ఫిబ్రిలేషనే కారణం.



**ఎలా కనుక్కోవడం?**

ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వల్ల హృదయ స్పందనల్లో వచ్చే హెచ్చుతగ్గులు స్థిరంగా ఉండవు. ఒక్కసారిగా తేడాలు వచ్చి, మళ్లీ మామూలవ్వొచ్చు. అందువల్ల ఈ సమస్యను ఈసీజీ ద్వారా తెలుసుకోవడం కూడా కొన్నిసార్లు కష్టం అవుతుంది. వైద్య సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత హృదయ స్పందనల రేటును రికార్డు చేయడానికి అనేక రకాల డివైస్‌లు వచ్చాయి. యాపిల్ వాచ్‌లు, ప్రత్యేకమైన సాంకేతికత ద్వారా రూపొందించిన దుస్తుల ద్వారా కూడా వీటిని రికార్డు చేయవచ్చు. ఇంప్లాంటబుల్ లూప్ రికార్డర్ ద్వారా ఒక మైక్రోచిప్‌ని చర్మంలో అమర్చి, ఆర్టియల్ ఫైబ్రిలేషన్‌ను కనుక్కోవచ్చు. అయితే బీపీ, షుగర్ లాంటి వ్యాధులున్నవాళ్లు, అప్పటికే గుండెపోటు రావడం, గుండె పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉన్నవాళ్లు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ ఉన్నవాళ్లు, ఒకసారి స్ట్రోక్ వచ్చిన వాళ్లు ఈ పరీక్షల ద్వారా ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. ఈ సమస్య ఉన్నవాళ్లలో గుండెదడ, ఆయాసం ఉంటాయి. ఎప్పుడూ నీరసంగా ఉంటుంటారు. కానీ పెద్దవాళ్లయితే వయసు వల్ల వచ్చిన నీరసం అని సరిపెట్టుకుంటుంటారు. కానీ అశ్రద్ధ చేయకూడదు. షుగర్ ఉండి, ఇలాంటి లక్షణాలుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

**ఎందుకిలా?**


సాధారణంగా వయసు పెరిగినాకొద్దీ శరీరంలోని అవయవాల్లో తేడాలు వస్తాయి. వాటి పనితీరు మందగిస్తుంది. అలా గుండె కొట్టుకోవడంలో కూడా సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీనికి తోడు ఆధునిక జీవనశైలి వల్ల ముంచుకొచ్చిన అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధులు ఉన్నవాళ్లలో కూడా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య వచ్చే అవకాశం ఎక్కువ. అంతేకాదు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ వల్ల కూడా గుండె కొట్టుకోవడంలో తేడాలు వస్తాయి.

**పరిష్కారం ఎలా.?**

మందుల ద్వారా గుండె గదుల్లో రక్తం గడ్డ కట్టకుండా చేయవచ్చు. నోటి ద్వారా తీసుకునే యాంటి కోయాగ్యులెంట్ మందులు 65 నుంచి 70 శాతం స్ట్రోక్ రిస్క్ రాకుండా నివారిస్తాయి. అయితే వీటి వల్ల రక్తస్రావం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. అందువల్ల ఇప్పుడు కొత్త మందులు వచ్చాయి. నావల్ యాంటి కోయాగ్యులెంట్స్ అనే ఈ మందులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. రక్తస్రావం అయ్యే అవకాశం చాలా తక్కువ. ఈ సమస్య ఉన్నప్పటికీ మంచి చికిత్సలున్నాయి. కాబట్టి అవగాహన పెంచుకుని, సకాలంలో డాక్టర్‌ను సంప్రదించాలని డాక్టర్ రఘు సూచించారు.

# బరువు దించే.. బేరియాట్రిక్ కాలం మారుతున్నది...

విధానాలు, ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. దాదాపు అన్ని పనులూ టెక్నాలజీ సాయంతోనే జరిగిపోతున్నాయి. దీంతో శారీరక శ్రమ తగ్గిపోయింది. ఈ ధోరణి ఊబకాయానికి దారితీస్తున్నది. బరువు పెరిగేకొద్దీ జీవితం బరువుగా మారిపోతుంది. అయినా, నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్య సమస్యలు రావచ్చు. ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదమూ ఉంది. బేరియాట్రిక్ సర్జరీలాంటి విధానాలతో ఊబకాయ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.



**ఎవరికి చేయవచ్చు?**

బేరియాట్రిక్ సర్జరీ.. బరువును నియంత్రించే శస్త్రచికిత్స. ఇది 'బ్యరోస్' (బరువు) అనే పదం నుంచి వచ్చింది. అయితే, ఈ సర్జరీకి కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి. 40 బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్)కంటే ఎక్కువ బరువు ఉన్నా.. లేదా 35 బీఎంఐ కంటే ఎక్కువ ఉండి.. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊపిరితిత్తులపై ఒత్తిడి (అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా) తదితర సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయాలని ఓ నియమం. గత ఏడాది ఈ మార్గదర్శకాలకు కొన్ని మార్పులు చేశారు. ఆ ప్రకారం.. బీఎంఐ 35 కంటే ఎక్కువగా ఉన్నా.. బీఎంఐ 30 కంటే ఎక్కువ ఉండి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయవచ్చు. భారతీయుల విషయానికొస్తే.. బీఎంఐ 27 కంటే ఎక్కువ ఉంటూ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు నిరభ్యంతరంగా ఈ సర్జరీకి వెళ్లవచ్చు.

**బీఎంఐ ప్రకారం..** ఒక వ్యక్తి బరువు (కిలోలలో)ను ఎత్తు (మీటర్ స్కేర్‌లలో)తో భాగిస్తే వచ్చే ఫలాన్నే సదరు వ్యక్తి బీఎంఐగా పరిగణిస్తారు. సాధారణ వ్యక్తుల బీఎంఐ 18-27 మధ్య ఉండాలి. అదే,18 కంటే తక్కువ ఉంటే పోషకాల లోపంతో బాధపడుతున్నట్టు. బీఎంఐ 27.5 కంటే ఎక్కువైతే ఊబకాయంగా పరిగణించవచ్చు.బీఎంఐ 35 కంటే ఎక్కువైతే.. మార్బిడ్ ఒబేసిటీ. ప్రాణాంతక ఊబకాయంగా భావించాలి. బీఎంఐ 50 కంటే ఎక్కువైతే.. 'సూపర్ ఒబేసిటీ'గా పరిగణిస్తారు. ఇది చాలా ప్రమాదకర స్థాయి. శరీరం రోగాల పుట్టగా మారిపోవచ్చు.

**జాగ్రత్తలు :** బీఎంఐ 25 స్థాయిలో ఉన్నప్పుడే అప్రమత్తమైతే మంచిది. ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని కొనసాగించాలి. చెడు కొవ్వులకు, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి.రోజూ అరగంట అయినా వ్యాయామం చేయాలి. ఒత్తిడి పెంచుకోకూడదు. మూడుపదుల తర్వాత తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి. బరువు పెరగడం వల్ల.. షుగర్ స్థాయి పెరుగుతుంది. ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. ఫలితంగా శ్వాస సమస్య ఏర్పడుతుంది. సీ-పాప్ యంత్రాలు వాడాల్సిన పరిస్థితి ఉత్పన్నం అవుతుంది.

**కీళ్లనొప్పులు వస్తాయి...**

మహిళల్లో సంతానలేమి (ఇన్‌ఫెర్టిలిటీ) సమస్య వస్తుంది. ఫ్యాటీలివర్ ఏర్పడి.. సిరోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉంది.

**నిర్ధారణ పద్ధతులు :** ఒక వ్యక్తి అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్న విషయాన్ని శాస్త్రీయంగా గుర్తించేందుకు రెండు పద్ధతులు ఉన్నాయి. మొదటిది.. అందరికీ తెలిసిన బీఎంఐ. రెండోది.. వెయిస్ట్ హిప్ రేషియో (నడుము/తుంటి నిష్పత్తి). ఈ నిష్పత్తి మహిళల్లో 0.8 కంటే తక్కువ ఉండాలి. పురుషుల్లో 1 కంటే తక్కువ ఉండాలి. అనంతరం రక్తపరీక్షలు, ఊపిరితిత్తులు, గుండె పరీక్షల ద్వారా ఏ అవయవంపై ఎంత ఒత్తిడి పడుతుందో తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానాలు :** అధిక బరువుకు రెండురకాల ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి సర్జికల్ పద్ధతి. దీన్నే బేరియాట్రిక్ సర్జరీ అంటారు. రెండోది.. ఎండోస్కోపిక్ పద్ధతి. బేరియాట్రిక్ పద్ధతిలో న్యూరో హార్మోనల్ సైకిల్‌ను నియంత్రించడంతో పాటు శరీరంలోని ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, ఇన్సులిన్ ఊటను బాగా పెంచుతారు. ఫలితంగా జీవక్రియ వేగవంతమై, కొవ్వు కరిగిపోతుంది. బేరియాట్రిక్ సర్జరీకి పెద్దగా సమయం పట్టదు. మొత్తం శస్త్రచికిత్స గంటన్నర నుంచి రెండు గంటల్లో పూర్తవుతుంది. రోగిని నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ చేయవచ్చు. శస్త్ర చికిత్స జరిగిన 10 రోజుల తరువాత రోగులు సాధారణ జీవనాన్ని గడపవచ్చు.

**ఎండోస్కోపిక్ పద్ధతి :** ఇది కూడా సురక్షితమైన విధానమే. కాకపోతే, 27-30 బీఎంఐ ఉన్నవారికే ఎండోస్కోపీ ద్వారా చికిత్స చేస్తారు. ఇందులో మళ్లీ రెండురకాలు. ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్ ఈ పద్ధతిలో రోగి పొట్టలోకి సైలైన్ నింపిన సిలికాన్ బెలూన్ పంపుతారు. దాదాపు ఆరు నెలల తర్వాత.. దాన్ని ఎండోస్కోపీ పద్ధతిలో తొలగిస్తారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆ తర్వాత మరో బెలూన్ పంపాలా లేదా అనేది నిర్ణయిస్తారు.

**బేరియాట్రిక్ సర్జరీతో ఉపయోగాలు**

70-80 శాతం అదనపు బరువు తగ్గిపోతుంది.
80-90 శాతం టైప్-2 డయాబెటిస్ నియంత్రణలోకి వస్తుంది.
70-80శాతం అధిక రక్తపోటు అదుపులోకి వచ్చేస్తుంది.
ఊపిరితిత్తులపై ఒత్తిడి తగ్గిపోతుంది. ఇక, సీ-పాప్ అవసరం ఉండదు.
మహిళల్లో సంతానలేమి సమస్య తీరిపోతుంది.అవయవ మార్పిడి అవసరమైన రోగులకు తగిన అవయవాలు లభిస్తాయి. ఎందుకంటే, అధిక బరువు సమస్య ఉన్న వారికి.. వారి పరిమాణానికి సరిపడా అవయవాలు లభించడం కష్టం.

**ఎండోస్లీవ్ :** ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ.. పద్ధతిలో రోగి పొట్ట సైజును తగ్గిస్తారు. దీంతో, ఇట్టే పొట్ట నిండిపోతుంది. తక్కువ ఆహారం తీసుకుంటారు. ఈ రెండు పద్ధతుల్లోనూ ఇన్‌పేషెంట్‌గా ఉండాల్సిన అవసరం రాదు. దాదాపుగా అదే రోజు డిశ్చార్జ్ చేస్తారు. తొలుత కొంత అసౌకర్యంగా అనిపించినా.. వెంటనే సర్దు కుంటుంది. ఈ విధానాల్లో తీవ్ర దుష్ఫలితాలు ఉండవు. అన్నిటికీ మించి ఊబకాయం వల్ల వచ్చే ప్రాణాపాయం తప్పుతుంది.

# తమలపాకుతో చాలా లాభాలు

**తమలపాకు ఆరోగ్యానికి మంచిది. ఇందులో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సాయపడుతుంది. తమలపాకు తింటే మరెన్నో ఉపయోగాలు..**



ప్రతి రోజు 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దగా నూరి వేడినీళ్లతో తీసుకుంటే బోద వ్యాధితో బాధపడుతున్న వారికి చక్కని ఫలితం కనిపిస్తుంది. తమలపాకు రసాన్ని రెండు కళ్లలోనూ చుక్కలుగా వేస్తే రేచీకటి సమస్య క్రమంగా తగ్గుతుంది. తమలపాకు రసాన్ని టీ స్పూన్ మోతాదులో తీసుకుంటే గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఎక్కువగా కూర్చొని పనిచేసేవారికి సాధారణంగా ఎదురయ్యే సమస్య వెన్నునొప్పి. వేడిగా ఉండే తమలపాకు రసాన్ని కొబ్బరినూనెతో కలిపి బాగా మిక్స్ చేసి, వెన్నుకు మర్దన చేయడం వల్ల తక్షణ ఉపశమనం కలుగుతుంది. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడేవారు ఆవనూనెను గోరువెచ్చగా చేయాలి. దీనిలో తమలపాకును నానబెట్టి ఈ మిశ్రమాన్ని ఛాతి మీద రాస్తే ఉపశమనం దొరుకుతుంది.రోజూ ఒక తమలపాకును తింటే మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. దెబ్బలు తగిలినప్పుడు వాపు, రక్తం గడ్డ కట్టడం లాంటివి జరిగినప్పుడు తమలపాకును వేడి చేసి వాపు లేదా రక్తం గడ్డ కట్టిన ప్రాంతంలో కట్టులాగా కడితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.భోజనం తర్వాత తమలపాకు తింటే నోరు శుభ్రమవుతుంది. ఇది జీర్ణక్రియకు బాగా తోడ్పడుతుంది. కానీ ఈ ఆకును అధికంగా తీసుకుంటే అనర్థాలు ఎదురవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పాన్, ఇతర ఏ రూపంలో అయినా రోజుకు ఒక ఆకును మించి తీసుకోవద్దని చెబుతున్నారు.చుండ్రు సమస్యతో బాధపడుతున్నవారు తమలపాకులను ముద్దగా చేసి తలకు పట్టించాలి. గంటసేపు ఆగి తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గుతుంది. ఇలా చుండ్రు సమస్య తగ్గేవరకు వారానికి రెండుసార్లు చొప్పున చేయవచ్చు.

# చలికాలంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడండిలా..!

చలికాలం వచ్చిందంటే చాలు.. పెద్దలకే కాదు.. పిల్లలకూ శ్వాస కోశ సమస్యలు ఎదురవుతుంటాయి. దగ్గు, జలుబు, జ్వరం తదితర అనారోగ్య సమస్యలు పెద్దల కన్నా పిల్లల్నే ఎక్కువగా ఇబ్బందులకు గురిచేస్తాయి. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం చాలా అవసరం. కింద సూచించిన పలు సలహాలను పాటిస్తే చలికాలంలో పిల్లల్ని ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యల బారి నుంచి కాపాడవచ్చు. మరి ఆ సలహాలు, సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! చలికాలంలో పిల్లలు పొద్దున్నే నిద్ర లేవడానికి బద్ధకిస్తుంటారు. ఈ సమస్య లేకుండా చేయాలంటే.. పిల్లల్ని రాత్రిపూట త్వరగా పడుకోబెట్టాలి. అలాగే తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలను రాత్రి పూట ఇవ్వాలి. దీంతోపాటు పాలను కూడా తాగించాలి. దీంతో చక్కగా నిద్ర పడుతుంది. ఉదయాన్నే ఉత్సాహంగా నిద్ర లేస్తారు. చలికాలంలో రాత్రి లేదా పగలు ఎప్పుడైనా సరే పిల్లలు బయటకు వెళ్తుంటే ఉన్ని దుస్తులు వేయాలి. ఈ కాలంలో ఐస్‌క్రీములు, కూల్ డ్రింక్‌లు వంటివి కొనివ్వడం మానేయాలి. పిల్లల తలను కప్పి ఉంచేలా స్వెటర్, మంకీ క్యాప్‌లను ధరింపజేయాలి. చలికి పాదాలు పగలకుండా ఉండేందుకు సాక్సులు, షూ ధరింపజేయాలి. చేతులకు







# అన్ని ఫ్లూ జ్వరాలకీ ఒకే వ్యాక్సిన్!



జలుబు, దగ్గులతో అతలాకుతలం చేసేది ఫ్లూ. ఇప్పటికే కొన్ని రకాల ఫ్లూ వైరస్‌లకి వ్యాక్సిన్లు ఉన్నాయి. కాని కొన్ని రకాల వైరస్‌ల వల్ల కలిగే ఫ్లూని ఏమీ చేయలేకపోతున్నాం. అయితే ఇప్పుడు అన్ని రకాల ఫ్లూ వైరస్‌లనూ నియంత్రించడానికి ఒకే వ్యాక్సిన్‌ను రూపొందించడానికి కసరత్తు జరుగుతోంది. జలుబుకు మందులు వాడితే వారంరోజుల్లో వాడకపోతే ఏడు రోజుల్లో తగ్గుతుందని ఓ మాట ఉండనే ఉంది.

అంటే జలుబును నియంత్రించే సరైన చికిత్స లేదని అర్థం. జలుబు కొన్ని వేల రకాల వైరస్‌లలో ఏదో ఒకదానివల్ల కలుగుతుంది. ఇవన్నీ ఫ్లూ వైరస్‌లే. అందుకే ఇన్ని రకాల వైరస్‌లకు వ్యాక్సిన్లు తయారుచేయడం కష్టమైంది. కాని ఇప్పుడు అన్నిటికీ కలిపి ఒకే వ్యాక్సిన్‌ను తీసుకొచ్చే పనిలో ఉన్నారు పరిశోధకులు. ఫ్లూ వైరస్‌ల ఉపరితలం మీద హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. హోస్ట్ కణాలపై దాడి చేయడానికి ఇదే మార్గదర్శనం చేస్తుంది.

ఈ ప్రొటీన్ వల్లనే వైరస్ మనల్ని ఇన్‌ఫెక్ట్ చేస్తుంది. ఈ హీమాగ్లుటినిన్‌లో తల (హెడ్), తోక (స్టాక్) అనే రెండు భాగాలుంటాయి. వీటిలో తల భాగం అన్ని వైరస్‌లలో ఒకేలా ఉండదు. కాని స్టాక్ మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. అందువల్ల హీమాగ్లుటినిన్ స్టాక్‌ను టార్గెట్ చేస్తూ వ్యాక్సిన్‌ను తయారుచేయవచ్చని భావిస్తున్నారు సైంటిస్టులు. ఇందుకోసం కైమెరిక్ హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ రకంపై పరిశోధనలు కొనసాగిస్తున్నారు.

ఈ పరిశోధనలు విజయవంతం అయితే యూనివర్సల్ ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్ రాక ఎంతో దూరంలో ఉండదంటున్నారు ప్రొఫెసర్ ఫ్లోరియన్ క్రామర్.

# నిలిచి గెలిచిన మన భాష




'కొందరికి తెనుగు గణంబుగా, కొందరికి సంస్కృతంబుగా, నేనందరి మెప్పింతు కృత్యులనయ్యె యెడలన్..' – పోతన

నిలిచి గెలిచిన మన భాషపుస్తకాల్లోకి పనికి రాదన్నరు. నోరు తిరగడం లేదని మూతి తిప్పింఁడ్రు. కటిక వధ చేసినా కిక్కురమననివ్వలె. పల్లికిలించి పరాచికమాండింఁడ్రు. బఫూన్ గాళ్లతో పలికిస్తూ భరించమన్నరు. అంటరానిదిగా చేసి అణిగుండమన్నరు.'ఆనిక్కాయ' అంటూ ఎగతాళి చేస్తే ఉడుక్కున్న వైచిత్రి. సొంత గడ్డపైనే పరాయిదంటే సర్దుకున్న దుస్థితి. ఇప్పుడు తలుగు తెంచుకున్న తెగువతనం ఇది. అసలుసిసలు భాషా మాతకే తల్లితనంగా మారింది.మొదటి నుంచి ఉద్యమ పంథానే తెలంగాణది, 'భాషా దోషం'పై కూడా బహువిధాలుగా పోరాడిన చరిత్ర. తల్లి పొత్తిళ్లలో పరాయి బిడ్డగా మారిన దైన్యాన్ని ఎదుర్కొని, బరిగీసి తెగించి సాధించాల్సిన పరిస్థితి తనది. ఒక కడుపుల పుట్టినోళ్లు గుడా ఒక్కలాగుండరనే కనీస నీయతి మర్సి, 'ఆడి పెత్తందార్లు', 'ఇడి యాస'ను బక్కపల్చనిది చేసి బజార్న నిలబెట్టినా భరించింది. 'ఆనిక్కాయ' భాష అని అవమానపరుస్తుంటే అమ్మ కౌగిట్లోనే గొంతు పెకలని బిడ్డగా గమ్మున్నుండాల్సిన పరిస్థితి ఉండగా, 'అమ్మకపు' కొట్లలోని వారి వికృతపు 'సొర'కాయ చెలరేగుతుంటే చూస్తుండిపాయె. ఇద్దరు బిడ్డల్లో స్వతహాగా 'సర్వ చందస్సోదహరణ వ్యాకరణాలున్న' ఐశ్వర్యాన్ని తరలివచ్చిన తెలుగుకు కట్టబెట్టి.., అభిమానం పొందిన బిడ్డను అనాథగా, లిపి కూడా లేని చిలిపిగా అభివర్ణించిన అవమానపు చాయలెన్నో. ముందొచ్చిన చెవులకంటే వెనుకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్టుగా ఉమ్మడి పాలనలో ఈ తల్లి యాసను ఈసడించింఁడ్రు.., మాటతీరు వక్రీకరించింఁడ్రు.., పుస్తకాల్లో పొసగనిదని ముద్రేసి..,కార్యాలయాల్లోనైతే కనీసం ప్రవేశమే లేనట్టుగా చిత్రీకరించింఁడ్రు.రుద్దుడును బల్మీటికి భరించిన నా తల్లి భాషకు వందనం. అన్నీ ఉన్నా నిన్ను ఎవరు లేనిదాన్ని చేస్తే తట్టుకున్న ధైర్యానికి అభివందనం. అరువై ఏండ్ల అణచివేతలో ఎన్ని భరించావో.., ఎన్నెన్ని దిగమింగావో. ఒంటినిండా బలమున్నా, ఆసరాలేని అనాథగా రోజులు లెక్కబెట్టి బిక్కుబిక్కున గడిపావ్. కళ్లముందటే 'గమ్మునుండవయ్యా' అని గొంతులు పిసుకుతున్నా భరిస్తూ మూలన నక్కితివి. డబ్బు యావ తప్ప మరేమీ లేని 'తెగబలిసిన గరీబు గాళ్లు' సైన్మాల్లో ఒకటి అర సందర్భాల్లో నీ ప్రయోగం చేస్తే ఎంత మురిస్తివి. గుడ్డిలో మెల్లలా తాకుతున్నారని సంబురపడ్తివి. పుట్టిన నేలపైనే పరాయిగా మారిన బాధను దిగమింగుతూ, ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న 'మూకలను' భరిస్తూ సాగిన సర్వ వ్యవహారీ సలాం నీకు. తిరిగిన కాలం., వదిలిన మైకం. ఒక్కసారిగా వాళ్లు వీళ్లయ్యారు., వీళ్లు వాళ్లయ్యారు. ఆయన రాకతో యాసకే ప్రాస కూర్చి రాతలు మొదలుపెట్టారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమవేళ నీ యాసే శ్వాసగా, పలుకులే తేనెలుగా మార్చిన రోజులు ప్రపంచానికి కొత్త ఒరవడిని చూపిన దృశ్యాలు. అంతకాలం బిడియపడి మూలన నక్కిన నా తెలంగాణ పదాలన్నీ ఆయన నోటినుంచి మాటలుగా జాలువారుతుంటే శత్రువుల్లో బెరుకు మొదలయ్యే, పేపరోళ్లకు వణుకు షురువయ్యే. తొక్కిపెట్టిన తీరును తుడిచివేసేందుకు పదరాని పాట్లు మొదలువెట్టే. పదకోశాలు తెప్పించుకునే, హెడ్డింగుల్లో నిన్ను చొప్పించి ప్రజల్లోకి చొచ్చేందుకు వాళ్లు యత్నించే. ఒకటికి పదిసార్లు నీ యాసనే ఉచ్ఛరిస్తూ, పదికి వందసార్లు నీ సరళిలోనే సమస్యలను తెలియజేసేసరికి బలిమీటికి 'మనతో కలిసిన తెలుగు' భయకంపితమయ్యే.'బెదిరించిన బరితెగింపు గాళ్లకు ఆయన' నోటి మాటలే సమాధానాలు కాగా, ఇక్కడి రాతలే శిలాశాసనాలయ్యాయి. తెలంగాణ సాహిత్యం ఇంత గొప్పదా అని పలు వేదికలపై ఆయన మునివేళ్లపై చదివిన పద్యాలు, పదాలతో కళ్లన్నీ తెరుచుకున్నాయి. రోజురోజుకు వేడెక్కిస్తున్న ఉద్యమంతో సిరా రంగు మారింది, రాత స్వభావం మార్చుకుంది. తప్పనిసరి పరిస్థితుల్లో కాగితంపై ముద్రణ మార్చాల్సి వచ్చింది.రాష్ట్రం రావడానికి ముందు విద్యాసంస్థల్లో, పని ప్రదేశాల్లో (ఉద్యోగ స్థలాల్లో), ఆఖరికి ఆలయాల్లో కూడా పలకడానికి చిన్నచూపునకు గురైన పదాలు కేసీఆర్ 'ప్రత్యేక' నినాద రంగప్రవేశంతో తారుమారయ్యాయి. అవతలివారి తీరు మారింది. అధికారిక కార్యక్రమాల్లో, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి సభా, సమావేశాలు, భేటీలు ఏదైతేనేం తెలంగాణ పదాలతో ఆకట్టుకునేలా వివరించిన తీరే నా తెలంగాణ యాస పునర్జన్మకు మూలమైంది. లక్షల్లో హాజరైన జనాలను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగాల్లో, కోట్లాదిగా ఉన్న యావత్ తెలుగు జాతికి చేసిన హితబోధలో కేసీఆర్ పదప్రయోగం కట్టిపడేసింది. ఒక్క దెబ్బకు వాళ్లంతా బోనాన్ని నెత్తికెత్తారు., బతుకమ్మను గుమ్మం దాటించారు.నవ్వులాటలో తెలంగాణ యాసను ఇరికించి నిర్లక్ష్యంగా మలిచిన తీరు అవమానకరం. దానికి సైన్మాల్లో మత్తు మందిచ్చి పడుకోబెట్టారు.., అప్పుడప్పుడు అన్నట్టుగా బఫూన్ల తోనో.., ప్రతినాయకుడి నోటితోనే పలికించి కించపరిచారు. 24 ఫ్రేమ్స్‌లో 14 రీళ్లు ఒక్కెత్తయితే, పొడిపొడిగా, యథాలాపనగా వచ్చిపోయే నీ యాస పడిన గోస వర్ణనాతీతం. అదీ నిన్నేదో ఉద్ధరించడానికి కాక నైజాం కలెక్షన్లు కొల్లగొట్టడానికే తప్ప మరోటి కాకపాయె.వెటకారపు మాటలకు, కక్కొచ్చే రోతకు కేరాఫ్‌గా 'ఏంరో.. నేనైతే విలన్ను' మంచిచెడు మానం మర్యాద అస్సలు పట్టించుకోనోన్ని..' అనే బాపతు డైలాగులుగా బలవంతపు ప్రయోగాలు. ఇప్పుడు తెలంగాణ కథలతో, భాషతో సినిమాలు రావడం, హిట్లు కొట్టడం.. యావత్ సినీ పరిశ్రమను షేక్ చేస్తున్నాయి. అంతకన్నా ఇంకేం గావాలె.ఏది ఏమైనా జీవి మనుగడకు మూలం భావ వ్యక్తీకరణ. సర్వకాలాల్లో సంబంధాలు సజీవాలుగా నిలిచేది భాషతోనే. మనుగడ కోసం జరిగే ప్రకృతి పోరాటంలో ప్రతి ప్రాణిది ఓ ప్రత్యేక శైలి. హావభావాలు వ్యక్తపర్చుకుంటూ.., కష్టసుఖాలు పంచుకుంటూ సాగడానికి ప్రతి ప్రాణికి ఓ భాష ఉంటుంది. మాటలు రాని జీవాలు సైగలతో సాగుతుంటే.., మాట్లాడే ఒకే ఒక ప్రాణి మనిషి మాటలతో వారధులను నిర్మించుకుంటాడు. ఎక్కడి భాష అక్కడిదే., ఎవరి ఒరవడి వారిదే. గెలిచి నిలిచిన తెలంగాణ యాసది అపార చరిత్ర. అమోఘ భవిత. ఘనకీర్తి ఎవరిదైనా కొలవాల్సిందే. అదే నేడు తెలంగాణలో అపార పారవశ్యంతో మెరుస్తూ, మురుస్తున్న నా తల్లి తెలంగాణ భాష. ముచ్చటగొలిపే పదప్రయోగంలో మైమరచిపోతూ పునీతమవుతున్న యాస. నిన్ను రాస్తే ఎంత హాయో.., నీ పలుకు వింటే ఎంత పారవశ్యమో. పాల కుండకు పట్టిన గేగు భాష.. ఉయ్యాల ఆటలో హుంకారపు శబ్దం తనంటా

# కోయిల గళం



– కాకి బలగం కోటి గళాల కలాపాలు భిన్నస్వరాల వేనవేల సుస్వరాగాలు అధికారమధిష్టించే ఆరాటంలో జనాల్ని వెర్రెత్తించే ప్రసంగాల ప్రలోభాలు దశాబ్దాలు ప్రజల్ని కన్నెత్తిచూడని నిర్లిప్తనాయకత్వం నేడు ప్రత్యక్షమై వల్లిస్తున్న ప్రబోధం 'నాకోసం కాదు – మీకోసం'

కోయిల గళం – కాకి బలగం
కోటి గళాల కలాపాలు
భిన్నస్వరాల వేనవేల సుస్వరాగాలు
అధికారమధిష్టించే ఆరాటంలో
జనాల్ని వెర్రెత్తించే ప్రసంగాల ప్రలోభాలు
దశాబ్దాలు ప్రజల్ని కన్నెత్తిచూడని నిర్లిప్తనాయకత్వం
నేడు ప్రత్యక్షమై వల్లిస్తున్న ప్రబోధం
'నాకోసం కాదు ––మీకోసం'
ఎన్నికల్లోనే స్ఫురించిన జీవన వేదం
సంక్షేమ జపమాల ధరించే రాజకీయం
ఒళ్లంతా పాకిన అధికార లాలసత ఈనాడు
తామసం కమ్ముకున్న మనోదౌర్బల్యం
సత్యాలను పాతరేసే చిత్రహింసలు
రాజ్యకాంక్ష రావణ కాష్టానికి రహదారి
అదే నేడు రాజ్యాధికార కౌటిల్యం
అగ్గిలా అలముకొన్న రాజకీయ మాలిన్యం
కటిక చీకట్లో పలవరించే దీన జనాలు
సిద్ధాంత కలిమి ఉద్ధరించని భావి జీవితాలు
దూరదృష్టి కరువైన దశాబ్దాల రాజ్యాధికారం
ఎన్నికలు ఓటరు విజ్ఞతకు విషమ పరీక్షా సమయం
దుష్ప్రచారాన్ని ఛేదించే బ్రహ్మాస్త్రం
లక్షల ఎకరాల ధాన్యాగారాల వరప్రదాయిని
'కాళేశ్వరం' కాలకూట విషమా?
సమగ్ర ప్రజాసంక్షేమం
కబోదుల కళ్ళకు కనుమరుగైందా?
గోబెల్స్‌ను తలదన్నే అభూత కల్పనలు
కాలాతీతంగా నిలిచే నవ్య ఆలోచనాధారలు
కోటిదివ్వెల్ని వెలిగించే క్రాంతిరేఖలు
కాకి బలగం పేల్చే మారణాస్త్రం
అది కోకిలగళం సంధించే దివ్యాస్త్రంచే నిస్త్రాణం.

# మానసిక సంపూర్ణత్వానికి కళ




మానసిక సంపూర్ణత్వానికి కళ 'కవిత్వం అవసరమే ..కానీ ఎందుకో తెలిస్తే !' అని ఓ రచయిత ఛలోక్తి విసిరాడు . మోండ్రియాన్ అనే చిత్రకారుడు యదార్థం క్రమేణా కళను తొలగించి దాని స్థానాన్ని ఆక్రమిస్తుందని అభిప్రాయపడ్డాడు. యదార్థంలో లోపించిన సమతుల్యతకు ప్రత్యామ్నాయంగా కళ జనిస్తుందనేది అతని వాదన. అయితే కళ ఆవశ్యకత ఎల్లప్పుడూ ఉంటుంది.

'కవిత్వం అవసరమే ..కానీ ఎందుకో తెలిస్తే !' అని ఓ రచయిత ఛలోక్తి విసిరాడు . మోండ్రియాన్ అనే చిత్రకారుడు యదార్థం క్రమేణా కళను తొలగించి దాని స్థానాన్ని ఆక్రమిస్తుందని అభిప్రాయపడ్డాడు. యదార్థంలో లోపించిన సమతుల్యతకు ప్రత్యామ్నాయంగా కళ జనిస్తుందనేది అతని వాదన. అయితే కళ ఆవశ్యకత ఎల్లప్పుడూ ఉంటుంది.జీవిత ప్రత్యామ్నాయంగా కళ, మనిషి చుట్టూ ఉన్న ప్రపంచంతో ఒక సమతుల్యతను ఏర్పరుస్తుందనే భావన కళ స్వభావాన్ని, దా ని అవశ్యకతను రేఖామాత్రంగా సూచిస్తోంది. ఈ భావన గతంలో కళ ఎంత అవశ్యకమో, నేటికీ అంతే అవసరమ ని నొక్కి చెబుతోంది. కళ మనిషికీ, జ గత్తుకూ మధ్యగల అనుబంధాన్ని వ్య క్తీకరిస్తుంది. మనిషి ఆంతరంగిక అవసరాలను కళ సంతృప్తి పరుస్తోంది .చాలామంది పుస్తకాలను చదువుతారు, సంగీతాన్ని ఆనందిస్తారు, సా హిత్యాన్ని ఆస్వాదిస్తారు. వారు మానసిక ప్రశాంతతను, వినోదాన్ని ఇలా కళను అనుభవించడం ద్వారా పొందుతారు.

సాహిత్యాన్ని చదివే సమయంలో ఎందుకు వారు ఆ సాహిత్యంలోని పాత్రలతో తా దాత్మ్యం చెందుతారు? ఆ పాత్రల సమస్యలకు, సవాళ్లకు ఎందుకు స్పందిస్తారు? ఆ సాహిత్యంలోని జీవితం వాస్తవం కానప్పటికీ, ఆ కల్పనను గాఢమైన యధార్థంలా ఎందుకు అనుభూతి చెందుతారు ? ఇందులో ఎలాంటి విచిత్రమైన వినోదం, ఆనం దం దాగి ఉంది? అంటే ఒక వేళ మనం మన జీవితం నుంచి ఆ కాల్పనిక ప్రపంచంలోకి వెళ్ళి మనలను మనం మర్చిపోతాం అని సమాధానం చెప్పవచ్చు. అప్పుడు ఎందుకు మన జీవితం మనకు సరిపోవడం లేదనే ప్రశ్న వస్తుంది. ఇతర కాల్పనిక పాత్రలను చిత్రీకరింపబడిన జీవితాన్ని చదువటం వల్ల మన జీవితంలోని పరిమితులను, అసంతృప్తిని ఎలా పోగొట్టుకుంటున్నాము అనే ప్రశ్న కూడా వస్తుంది.ఇందుకు సమాధానంగా మనిషి తన జీవిత పరిమితులను అధిగమించి ఓ సంపూర్ణత్వం పొందేందుకు, సాహిత్యాన్ని సాధనంగా ఉపయోగిస్తున్నాడు అని చెప్పవచ్చు. అతను తన జీవిత పరిమితులను, బలహీనతలను అధిగమించి, తనను తాను మరింత బలవత్తరం చేసుకునేందుకు సాహిత్యం ఉత్తేజం కలిగిస్తుందని చెప్పవచ్చు.తాను ఇతరులతో, వారి జీవితాలతో తాదాత్మ్యం చెంది, తన సొంత వ్యక్తిగత సమస్యల నుంచి ఊరట పొందుతాడు.తాను వ్యక్తిగా చే యలేనివి, సాహిత్యంలోని పాత్రల నుంచి స్వీకరించి, ప్రేరణ పొంది సం తృప్తి చెందుతాడు. తాను తన ఏకాకిత నం నుంచి, సమాజ సమూహంతో మ మేకం చెందడం ద్వారా, సంపూర్ణత్వా న్ని పొందుతాడు. తాను ఇతరులతో కలిసి ఉండాలనే సామాజిక వాంఛ నుంచి ఇలా సాహిత్యం నుంచి, జీవితంతో అనుబంధం ఏర్పరుచుకోవడం ద్వారా ఆనందాన్ని పొందుతాడు.కళ వ్యక్తిని అతని జీవితం నుంచి తా త్కాలికంగా వేరుపరిచి, ఒకరకమైన మాంత్రిక స్థితిని సృష్టిస్తుంది. వ్యక్తి తన నుండి తాను వేరుపడి, ఆ కాల్పనిక ప్రపంచంతో తాదాత్మ్యం చెందడం ద్వారా, తిరిగి తన శక్తిని పుంజుకుంటాడు.

ఆ స్థితి తాత్కాలికమే అయినప్పటికీ అది అతనికి ఎంతో ఆనందం కలిగిస్తుంది. కళను మనిషి వ్యక్తిగతంగా ఆస్వాదించినా, అందులో విశ్వజనీనమైన అనుభూతిని పొందుతాడు. అలా కళ మనిషిని తన పరిమితులను అధిగమించి, ఒక సంపూర్ణత్వం పొందేలా దోహద పడుతుంది. మనిషిని సమాజంతో ఐక్య పరుస్తుంది. తనకు ప్రపంచానికి మధ్య ఓ నిరంతర సమతుల్యత సాధించేందుకు ప్రేరేపిస్తుంది. అందువల్లే మనిషి కళ నుంచి ఆనందం పొందుతాడు. కళలను ఆస్వాదిస్తాడు, కళ మనిషికి అన్ని కాలాల్లో నూ అవసరం. కళ మనిషిని మనీషిగా లుస్తుంది

# కనబడుట లేదు !



కళ్ళున్నా.. చూపులేదు
బహిరంగంగా
చూడడం మానేశాక
అంతర్గత అల్లకల్లోలం
మరెప్పుడు చూస్తానో !
అక్కడన్ని కిరాతకంగా
కుతికె పిసికి చంపిన
మరణాలే అగుపిస్తాయి!
అచ్చం మేకపిల్లను హలాల్ చేసినట్లు
జీవగంజి ఆశ చూపి
జీవం తీసుకున్న క్షణాలెన్నో..!
కంచంలోకి మెతుకులు
రావాలంటే
కాసిన్ని కుట్రలు నేర్వాలని
పూటకో పాటందుకున్న రోజులెన్నో..!
నిజమే వేశ్య వేషమేసినా
వ్యవస్థలెన్నో..!
దొంగ కొడుకుల రాజ్యాన
మూగబోయిన నన్ను..
సందులో దాచిన..
చిన్నప్పటి పలక చీదరించుకొని
చెంప ఛెళ్లుమనిన సందర్భాలెన్నో !
నేరం నాదే..
నేరస్థుడే కనపడటం లేదు
లెక్కతేలని కత్తిపోట్లతో
కొన ఊపిరితో తప్పిపోయిన నేను
నాకు కనపడుట లేదు



# ఇది నిజం!!

బాలల దినోత్సవం రోజునా..
చిన్నారుల హననం
జరుగుతూనే వుంది!
నవ్వులు చిందాల్సిన ముఖాలలో..
పసిమిదేరిన పాదాలలో..
మృత్యువు ఎగురుతూనే ఉంది!
పచ్చి మాంసంలో మురికి
తెగిపడుతున్న మాంసఖండాలే
ఎక్కడ చూసినా..!
పాలుగారే.. పెదవుల నుంచి రక్తం..
ఏరులై పారుతోంది!
అడుగడుగునా.. ఇది నిజం..!
ఆసుపత్రుల్లోనే మృత్యు కౌగిలి
చేరుతున్న నవజాత
శిశువులు
యుద్ధోన్మాదానికి బలైన
వేలాది చిన్నారులు..
తల్లిదండ్రులు ఎందుకు..
విగతజీవులయ్యారో తెలియక..!
తామెందుకు క్షతగాత్రులయ్యామో అర్థంకాక..!
ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారులు!!
ఖచ్చితంగా.. ఇది నిజం!
మతోన్మాదం, జాత్యహంకారం
అనే విష బీజాలు.. బీభత్సంగా..
కరాళ నృత్యం చేస్తున్నాయి!
రాబందుల రెక్కల చప్పుడు
ఉన్మాదుల పద ఘట్టనలు
అశక్తుల మృత్యుకీలల భగభగలు
ప్రపంచానికిదొక గుణపాఠం!!
ఒక్కటి మాత్రం నిజం..!
ఈ చరిత్ర ఇక్కడితో ముగిసిపోదు..
మానవత్వం యొక్క జ్వాల రగిలించడానికి..
అభ్యుదయ శక్తులను కదిలించడానికి..
నిజంగానే ఇదొక హెచ్చరిక!!
సోదరభావపు చిన్నకీలు
పెరుగుతూనే ఉంటుంది!
శాంతి కపోతం తన రెక్కలు విప్పుతూనే వుంటుంది!
ఇది నిజం.. కచ్చితంగా ఇదే నిజం!!

# దైవలీలలను ఛేదించతరమా

భారతదేశం అంటేనే అంతుచిక్కని మిస్టరీలకు పెట్టింది పేరు. భారతదేశం ఆధ్యాత్మికానికి నిలయం. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అద్భుతమైన దేవాలయాలు దర్శనమిస్తూనే వుంటాయి. అయితే వీటిలో కొన్ని మిస్టరీతో మిళితమై ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అలాంటి మిస్టరీలు ఇప్పటివరకూ వీడనే లేదు. పరిశోధకుల కన్నుకు కూడా వాటి అంతుచిక్కలేదు. మన దేశంలో ఎన్నెన్నో మిస్టరీలున్న దేవాలయాలు అనేకం వున్నాయి. వాటన్నిటికీ ఒక్కొక్క దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత కలిగివుంది. వాటి అద్భుతాలను తెలుసుకుందాం

మహారాష్ట్రలో వున్న ఒక చిన్న గ్రామం. ఈ వూరిలోని ఏ ఒక్క ఇంటికి కూడా తలుపులుండవు. అయితే ఇక్కడ దొంగ తనాలు జరిగిన సంఘటన ఒకటి కూడా లేవు.

ఒకవేళ దొంగత నం చేస్తే అక్కడ వుండే శనిదేవుడు.. శని రూపంలో శిక్షిస్తాడని భక్తుల నమ్మకం. మరో విశేషం ఏంటంటే డబ్బులు దాచిపెట్టే బ్యాంకులకు కూడా ఇక్కడ వారు తాళాలు వేయరు.

**యాగంటి నందీశ్వరుడు**

ఆంధ్రప్రదేశ్‌లో ఇది ప్రసిద్ధిచెందిన క్షేత్రం. ఇక్కడ వున్న నంది విగ్రచహం మిస్టరీ ఇప్పటివరకూ వీడనేలేదు. మొదట్లో చిన్నగావున్న నంది విగ్రచహం రాను రాను పెరుగుతూ వచ్చి ఆలయప్రాంగణాన్ని ఆక్రమించుకుందని స్థానికులు చెబుతూంటారు. దీనికి సైంటిస్టులు చెప్పే మాట ఏమిటంటే.. ఆ రాయి పెరిగే స్వభావ గుణాన్ని కలిగివుందని, అందుకే ప్రతి 20 ఏళ్ళకు ఒక ఇంచి చొప్పున పెరుగుతూ ఉంటుందని అంటుం టారు. అయితే భక్తుల నమ్మకం మాత్రం అది కాదు. యుగాంతంలో ఆ నంది పైకి లేచి రంకె వేస్తుందని అక్కడి భక్తులందరూ నమ్ముతూవుంటారు..

**గాలిలో తేలే లేపాక్షిలో స్థంభం**

ఆంధ్రప్రదేశ్‌లోని ఆనంతపురం జిల్లాలో లేపాక్షి వుంది. ఇక్కడవున్న స్థం భాలు చాలా మిస్టరీగా మిగిలిపోయాయి. ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో నిర్మించారు. ఈ స్థంభం క్రింద పేపర్‌కానీ, క్లాత్‌కానీ ఈజీగా పట్టిం చేయొచ్చు. అంటే స్థంభానికి ఫ్ల%అ%ోర్‌కి మధ్య గ్యాప్ ఉంటుందన్నమాట. స్థంభం క్రింద ఫ్ల%అ%ోర్ ఏ సపోర్ట్ లేకుండా ఆలయాన్ని మోస్తుందని అర్థం. స్థంభం నేలని తాకకుండా ఆలయాన్ని ఎలా మోస్తుందో, ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేకపోయారు..

**తంజావూరులో మిస్టరీ**

తంజావూరులోని బృచహదీశ్వరాలయం ఇప్పటికి ఒక మిస్టరీగానే వుంది. దీనిని రాజరాజచోళుడు 11వ శతాబ్దంలో నిర్మించాడు. ఈ ఆలయంలో రచహ స్యం దాగి వుంది. ఈ ఆలయంలో దాగిన రచహస్యం నీడ. ఈ ఆలయపు నీడలు ఎవరికి కనిపించవు. సంవత్సరం పొడుగునా ఏ రోజు చూసినా.. సాయంత్రంవేళ ఆ దేవాలయం నీడలు భూమి మీద పడకపోవడంతో ఇది ఎవరికీ అంతుచిక్కని రచహస్యంగా మిగిలిపోయింది. అలాగే ఆ ఆలయానికి ఉపయోగించిన గ్రానైట్‌ను కూడా ఎక్కడ నుండి తీసుకోచ్చారనేది కూడా తెలియదు.

**పూరీజగన్నాథ్ ఆలయం**

పూరీజగన్నాథ్ ఆలయంలో నీడ ఎలాంటి సమయంలో కూడా కనిపించ దు. అంతేకాదు పూరీక్షేత్రానికి సమీపంలో బంగాళాఖాతం



సముద్రం వుంది. ఆ సముద్రపు శబ్దం కూడా ఈ ఆలయంలోకి వినిపించదు. ఆలయ సించహద్వారం వరకూ సముద్రఘోష వినిపిస్తుంది. అది దాటి లోపలికి వెళ్తే శబ్దం అనేదే వుండ దు. మరి ఆ టెక్నాలజీ ఏంటో కూడా అంతుచిక్కలేదు


**ప్రతీ ఇంట్లో పాములకు**

మహారాష్ట్రలోని షోలాపూర్ మ నం రోజూ ఉపయోగించే బెడ్ షీట్‌ల కు పెట్టిందిపేరు. ఇక్కడ ఒక వింత గ్రామం వుంది పేరు షెత్పల్.. ఈ గ్రామంలో పాములకు పూజ చేయ టం ఆనవాయితీ. ఈ గ్రామంలో ప్ర తి ఇంట్లో పాములకు కూడా ఒక గది వుంటుంది. ప్రతి ఇంట్లో మనుష్య లు తిరిగినట్టే పాములు కూడా తిరు గుతూవుంటాయి. కాని ఇంతవరకూ ఆ గ్రామంలో ఏ పాము ఎవరినీ కరి చినట్టు కంప్లైంట్స్ కూడా లేవు. ఏమై నా పాము తిరుగుతోంది.. అంటేనే భయమేస్తోంది కదూ!

**తేళ్ళే కాపలా కాసే అమ్రోహా**


ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా అనే పుణ్యక్షేత్రం చుట్టూ కాపలాగా ఎవరుంటా రో తెలుసా, తేళ్ళు!! అవును.. ఇక్కడ ఆలయం లోపల.. చుట్టూ తేళ్ళు తిరుగుతూ నే వుంటాయి. ఒకటి కాదు, రెండు కాదు వేల సంఖ్యలో. అయితే ఇవి అక్కడకు వచ్చే భక్తులను కుట్టవు. వారు వాటిని పట్టుకుంటారు కూడా. తూర్పు గోదావరి జిల్లాలోని దివిలి గ్రామంలో తిరుపతి అనే ఊరు ఉంది అక్కడ వేంకటేశ్వర ఆలయం ఉంది అది ఎవరు ఎంత ఎత్తులో ఉంటే అంతే ఎత్తు లో కనిపిస్తుంది. ఇలాంటి ఎన్నో మిస్టరీలు మనదేశంలో ఉన్నాయి. వీటి రచహస్యా లు ఏంటి అన్నది మన శాస్త్రవేత్తలకు ఇంతవరకు అర్థం కాలేదు. ఇప్పటికి అవి మిస్టరీగానే ఉండిపోయాయి.

# రాధాకృష్ణుల సేవాభాగ్యం




రాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన 'హ్లాదినీ శక్తి' స్వరూపమే ఆమె అని 'శ్రీ చైతన్య చరితామృతం' వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించినప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమానందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు.పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి. రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. 'రాధాకుండం' అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా 'బృహత్ గౌతమీయ తంత్రం' పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్షకుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీ మద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు 'రాధ' అనే నామాన్ని ప్రస్తావించిన వైనం 'దశమస్కంధం'లో (10.30.28) చూస్తాం. 'అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః' అనే ఈ శ్లోకంలోని 'ఆరాధితః' అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన 'వేదాంత శ్యమంతకం' వెల్లడించింది.'సమస్త అవతారాల్లో ఏ విధంగా శ్రీకృష్ణుడే స్వయం భగవంతునిగా పరిగణించబడుతాడో, అదేవిధంగా లక్ష్మీదేవి సమస్త అవతారాలకు శ్రీమతి రాధారాణియే ఆదిమూలమై ఉన్నది' (వేదాంత శ్యమంతక (2.37). కనుక, భక్తిమార్గంలోకి ప్రవేశించిన వారందరికీ రాధారాణి చరణాశ్రయమే సర్వశ్రేయస్కరం. ఆమె కృపలేనిదే శ్రీ కృష్ణుని సమీపించడం అసాధ్యం. అందుకే, భక్తులు ముందుగా రాధారాణి కృపను అర్థిస్తారు. తల్లి అనుగ్రహిస్తే తండ్రి తేలిగ్గా ప్రసన్నుడైనట్లు శ్రీకృష్ణుడు వెంటనే వారిని కరుణిస్తాడు. 'రాధాకృష్ణుల సేవాభాగ్యాన్ని' అనుగ్రహించమని ప్రార్థించే సులభమైన మార్గమే 'హరేకృష్ణ' మహామంత్రం. ఇందులోని 'హరే' అనే నామం సైతం శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన రాధారాణిని సూచిస్తుంది. 'హరేకృష్ణ' మంత్రాన్ని నిత్యం జపించడం వల్ల కలి కల్మషాల నుంచి విముక్తులమై, రాధాకృష్ణుల అనుగ్రహాన్ని తప్పక పొందగలం.

# సంసార వృక్షఫలం మోక్షమే!



భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి 'మీకే జన్మ కావాలని' అడిగితే ఆయనను 'మానవజన్మ ఇమ్మని' కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. 'యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)' అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ 'అన్ని' అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు 'అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?' అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం 'ఛాందోగ్యోపనిషత్తు'లో ఉంది. 'సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్' (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం 'సత్' పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు. 'ముండకోపనిషత్తు' దీనిని ధ్రువపరుస్తున్నది. 'సూక్ష్మాచ్చ సూక్ష్మాతరం విభాతి' (3-1-7). సూక్ష్మమైన ప్రకృతిని నామరూప జగత్తుగా మార్చినవాడు భగవంతుడే. శరీరధారియైన జీవునికే రూపం, నామం లభిస్తాయి. నిజానికి జీవుడు అణువుకంటే సూక్ష్మమైనవాడు కనుక, అతనికి రూపం లేదు. శరీరంలోకి ప్రవేశించేంత వరకు పేరుకూడా లేదు. ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల తానే శరీరంగా భావించినప్పుడు, శరీరసుఖం కోసం కర్మలు చేస్తూ జన్మలు ఎత్తుతుంటాడు మానవుడు. కానీ, ఈ పాంచభౌతికమైన శరీరంలో తాను ఉన్నట్లు, దానికంటే భిన్నమైనట్లు, దాన్ని వదులుకోవడమే శ్రేయస్కరమైనట్లు ఎప్పుడైతే భావిస్తాడో అప్పుడు మానవుడు పురుషార్థాలపట్ల దృష్టి పెడతాడు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అనే సూక్తిని ఆకళింపు చేసుకొని ధర్మకార్యాలే తలపెడతాడు. పరోపకార కర్మలకే ప్రాధాన్యమిస్తూ, యథోచితంగా లభించిన సంపదతో జీవితాన్ని కొనసాగిస్తూ, సుఖాలను అనుభవిస్తూ పరమ పురుషార్థమైన మోక్షం వైపు సాగుతాడు. మనం ఎప్పుడైతే నిష్కామబుద్ధితో కర్మలు చేస్తామో అప్పుడే ప్రకృతి బంధనాలనుంచి బయటపడగలుగుతాం. కర్మనే మనల్ని బంధిస్తుంది. అదే తిరిగి మనలను మోక్షం వైపు మళ్లిస్తుంది. 'కర్మ వై చిత్ర్యాత్ సృష్టి వైచిత్ర్యమ్' (సాంఖ్యం? 6-46). కర్మ వైచిత్రివల్లే ఈ విచిత్రమైన సృష్టి రచన జరిగింది. ఎప్పుడైతే కర్మబంధనాల నుంచి మనకు విముక్తి లభిస్తుందో, అప్పుడే విశ్రాంతి లభిస్తుంది. నదులు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరి నామరూపాలు విడిచి కనిపించకుండా పోయినట్లుగా, జ్ఞానికూడా నామరూపాలను విడిచి, పరాత్పరుడైన భగవంతున్ని చేరుకొంటాడు. ఇది నిష్కామకర్మ యోగం వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి యోగి తన యోగాగ్నిలో కర్మలను దగ్ధం చేసుకోగలుగుతాడు. సంసార బంధనాలనుంచి బయటపడి మోక్షస్థితిని చేరుకొంటాడు.



# కైకేయిలో అంత స్వార్థమా?

**రామాయణంలో కైకేయి తన భర్త (దశరథుడు)ను కోరరాని వరాలు కోరడం న్యాయమేనా? తన కొడుకు (భరతుడు) మనసు తెలుసుకోకుండా స్వార్థబుద్ధిని చూపడం ఎంతవరకు ధర్మం?**

రామాయణం ఆత్మ ప్రధాన కావ్యం. రాముడు సాక్షాత్తు శ్రీమహా విష్ణువు. ఈ అప్రమేయ తత్త్వాన్ని మానవులు తెలుసుకునేందుకే 'కైకేయి పాత్ర' చక్కగా ఉపయోగపడింది. కైకేయి చేసిన 'రామ పట్టాభిషేక భంగం' అనేది పైకి తప్పు వలె కనిపించినా అది లోక శ్రేయస్సుకు జరిగిన మహోపకారంగానే భావించాలి. ఈ విషయం శ్రీరామునికీ తెలుసు కనుకనే చిన్నమ్మను తప్పు పట్టలేదు. ఇంకా, ఎక్కువగానే గౌరవించాడు. మంథరకూడా దేవతలతో ప్రేరేపితమైందే. దీని వెనుక 'రావణాసుర వధ' అనే ఒక బృహత్ కార్యం దాగి వుంది. ఇది జరగాలంటే, రాముడు అయోధ్యను విడిచి వెళ్లక తప్పదు. ఇంతేకాదు, దట్టమైన అడవులున్న అయోధ్య పరిసర ప్రాంత ప్రజలు ఆటు క్రూరమృగాలతోనూ, ఇటు రాక్షసులతోనూ పీడింపబడుతూ వున్నారు. 'దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ'కు రామ వనవాసం అనివార్యం. అసలు, 'కైకేయి వరాలు' కోరక పోతే రామాయణ కావ్యమే లేదు. అయోధ్య నుండి రాముడు బయటకు వెళ్లడానికి బలమైన కారణంగా 'కైకేయి ఉదంతాన్ని' పేర్కొనాలి. ఆమెకూ తెలుసు 'రాముడు తన తండ్రి మాట కాదనడని'. అందుకే, అలాంటి కోరరాని వరాలనే కోరింది. దాని వెనుక ఒక మాతృహృదయాన్ని చూపించడం గ్రంథకర్త గొప్పతనం. ఎంతమంది చెప్పినా కైకేయి తన పట్టుదల వదలలేదు. 'నువ్వు వరాన్ని ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని' దశరథుడిని బెదిరించింది కూడా. తల్లిని వారించే శక్తి ఒక్క భరతుడికి మాత్రమే ఉంది. కానీ, ఆ సమయంలో అతను మేనమామల దగ్గర ఉన్నాడు. వరాలు, శాపాలు మానవ ప్రవృత్తికి సంబంధించినవే. అవి అన్నీ కర్మ సిద్ధాంతాన్ని అనుసరించే పుట్టాయన్నదీ గమనార్హం.

# సాయిబాబా యోగశక్తి మహిమ



భక్తులను సంరక్షించ డంలో శ్రీ సాయిది ఒక విభిన్న మైన పద్ధతి. భక్తులు తన వద్ద కు రోగాలతో బాధపడుతూ వచ్చి తగ్గించమని ప్రార్ధించి నప్పుడు విభిన్నమైన పద్ధతు లలో సాయి వారికి చికిత్స చేసేవారు. కొంతమందికి ఊ దీ, తీర్థ ప్రసాదాలను ఇవ్వ డం, మరికొంత మందికి తలపై చేయి పెట్టి లేదా రోగగ్ర స్తమైన శరీరపు భాగాన్ని తాక డం ద్వారా ఇంకొంతమందికి కలలో కనిపించి తీసుకోవల్సి న మందు తెలుపడం, కొందరి కి అపథ్యమైన ఆహారం స్వీకరించమనడం, ఇలా వివిధ రకాలుగా చికిత్స చే సి ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధుల నుండి తమ భక్తులను శ్రీ సాయి రక్షించా రు. ప్రమాదకరమైన క్షయ రోగంతో బాధపడుతున్న భక్త భీమాజీ కి సాయి కలలో అతను బాధలు పడే టట్లు చేసి అతని రోగాన్ని తగ్గించారు. కలలో నరక యాతన అనుభవించిన తర్వాత జాగృత్ వ్యవస్థ లోనికి వచ్చాక అతని క్షయ రోగం మాయమైపో యింది. మరొక సందర్భంలో శిరిడీలో నివశిస్తుండ గా కాకా దీక్షిత్‌కు తీవ్రంగా జ్వరం వచ్చింది. లేవ లేకున్నాననీ, తనకు మందు ఇప్పించమని అతను శ్యామా ద్వారా శ్రీ సాయికి కబురు చేసాడు. సాయి కోపంతో "ప్రతీవారు కోరికలతో నా దగ్గరకు వచ్చే వారే! నేనేమీ వైద్యుడను కాను. అతనిని ఇంటికి వెళ్ళి పోమని చెప్పు" అని అన్నారు. "సాయీ కాకా మిమ్మ ల్నే నమ్ముకున్నాడు. ఇంత తీవ్రమైన జ్వరంతో అత నింటికి ఎలా వెళ్ళగలడు? దయచేసి అతని బాధను తగ్గించండి!" అని శ్యామా సాయిని వేడుకున్నాడు. అయినా సాయి మనసు మారలేదు. బొంబాయికి తిరిగెళ్లడానికి తనవద్ద శెలవు తీసుకోడానికి వచ్చిన దీక్షిత్‌తో సాయి "తక్షణమే ఇంటికి పో! ఎలా వచ్చిన జ్వరం అలానే పోతుంది. సీమ బాదం పప్పు, పిస్తా కలిపిన పాయసం శుభ్రంగా తిని తిరుగు. పడుకోకు" అని అన్నారు. శ్యామాను తోడు గా దీక్షిత్‌తో పంపించారు సాయి. బొంబాయి చేరేసరికి దీక్షిత్ వళ్ళు తీవ్రమైన జ్వరం తో కాలిపోతోంది. కుటుంబ సభ్యులందరూ ఆందోళన పడ్డారు. డాక్టర్లు మందులు ఇవ్వజూసారు కాని వాటిని దీక్షి త్ సున్నితంగా తిరస్కరించా డు. ఈ భౌతిక ప్రపంచంలోని డాక్టర్ల కంటే ఈ సృష్టి, స్థితి లయకారుడైన సాయిపైనే దీక్షి త్‌కు గురి. ఏ మందులు వేసు కోకుండా, సాయి చెప్పిన అప థ్యమైన ఆహారం తింటూ దీక్షి త్ హాయిగా వున్నాడు. జ్వరం దానంతట అదేపో యింది. శారీ రక రోగమే కాక అజ్ఞానమమే మానసిక రోగం కూడా తొలగాలి అందుకే బాధలను ఓర్చు కోవాలని (సబూరి) ఈ లీల ద్వారా మనకు తెలియ జేసారు. ఎటువంటి వ్యాధులు సంభవించినా సాయి సన్నిధిని శరణు వేడితే ఆ సద్గురువు అనుగ్రచహం వలన వాటంతట అవే మటుమాయమౌతాయి. మరొక సందర్భంలో సాయి భక్తుడైన రఘువీర పురందరే శిరిడీ యాత్రకు బయలుదేరినప్పుడు అ తని కుమారుడికి తీవ్రంగా జ్వరం వచ్చింది. అందు కనే అతని భార్య ప్రయాణం మానుకుంది. పురంద రే తల్లి ఆమెకు తోడుగా వుండిపోతానని అంది కాని ఆ అవసరం లేదని పురందరే ఆవిడను తనతో శిరిడీకి తీసుకువెళ్లాడు. అదే రోజు రాత్రి పురందరే భార్యకు శ్రీ సాయి కలలో కనిపించి, ఆమె కుమారుడి నుదిట ఊదీ పెట్టి ఆశీర్వదించి అంతర్ధానమయ్యారు. కల చెదిరి చూసేసరికి ఎవ్వరూ కనిపించలేదు. ఆ క్షణం నుండే ఆ బిడ్డకు జ్వరం తగ్గిపోయింది. ఏ మందుల అవసరం లేకుండానే క్షణాలలో తన బిడ్డ అనారోగ్యా న్ని తగ్గించిన శ్రీ సాయిబాబా భక్తవత్సలతకు, అపూ ర్వమైన యోగశక్తికి ఆ తల్లి మనస్సులోనే శత కోటి వందనాలు అర్పించింది.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. దీన్ని మొదట్లో లేములవాడ, లేంబాల వాటిక అనే పేర్లతోనూ పిలిచేవారని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. రాజన్న అని నోరారా పిలుచుకునే ఈ రాజరాజేశ్వరస్వామి.. ఎంతో మహిమగల దేవుడని భక్తుల విశ్వాసం.క్షేత్రచరిత్ర/స్థలపురాణం: మాళవ ప్రభువైన రాజరాజ నరేంద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పౌరాణిక ఆధారాలు చెబుతున్నాయి. వేములవాడను చాళుక్యులు రాజధానిగా చేసుకొని పాలించినట్లు చరిత్రలో ఉంది. చాళుక్య రాజులలో మొదటి రాజు వినయాదిత్య యుద్ధమల్లుడు, అతని కుమారుడు అరికేసరి, ఆ తర్వాత రెండో యుద్ధమల్లుడు వేములవాడ కేంద్రంగా రాజ్యాన్ని పాలించారు. చాళుక్య రాజుల్లో చివరివాడు.. భద్రదేవుడి కుమారుడైన మూడో అరికేసరి అని దేవస్థానంలో ఉన్న శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ ప్రత్యేకత: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ధర్మగుండంలో పుణ్యస్నానం చేసి కోడెమొక్కు చెల్లించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాతే భక్తులు స్వామిని దర్శించుకొని ప్రధాన పూజలైన కల్యాణం, అభిషేకం, అన్నపూజ, కుంకుమ పూజ, ఆకుల పూజ, పల్లకిసేవల వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. భక్తుల్లో చాలామంది స్వామివారికి తమ తలనీలాలు సమర్పించి తమ ఎత్తు బంగారాన్ని(బెల్లం) స్వామికి మొక్కుగా చెల్లించి.. ఆపై దాన్ని స్వామి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ప్రతినెలా దాదాపు 10లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకొంటారని అంచనా.

ప్రధాన వేడుకలు: ఆలయంలో ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడురోజులపాటు వైభవంగా జాతర నిర్వహిస్తారు. సుమారు 5-6 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. ఆపై శ్రీరామనవమి సందర్భంగా జరిగే శివ కల్యాణోత్సవాలు ఈ క్షేత్రం ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. పదివేలమంది హిజ్రాలు, 25 వేల మంది శివపార్వతులు శ్రీరామనవమి రోజున శివుడిని పెళ్లాడతారు. అలాగే.. త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రోత్సవాలూ ఇక్కడ విశేషంగా నిర్వహిస్తారు. మాస శివరాత్రి, ఏకాదశి రోజున స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశిపూజ, మహాలింగార్చన చేస్తారు. ఇందులో పాల్గొనే దంపతులతో పాటు కుటుంబసభ్యులను అనుమతిస్తారు. కల్యాణపూజలో పాల్గొన్న భక్తులకు 20లడ్డూలు, భోజన వసతి కల్పిస్తారు.

ఆలయాన్ని ఉదయం 4 గంటలకు తెరిచి రాత్రి 10.20 గంటలకు పవళింపుసేవ అనంతరం మూసివేస్తారు.

ధర్మదర్శనం ఉచితం, ప్రత్యేక దర్శనం రూ. 20, ప్రత్యేక ప్రవేశదర్శనం రూ. 100

సాధారణ దర్శనం: ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, రాత్రి 7.30 నుంచి 8.30 వరకు

ప్రత్యేక దర్శనం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 వరకు. ఒక టికెట్‌పై నలుగురిని మాత్రమే అనుమతిస్తారు.

ప్రత్యేక దర్శనం టికెట్లకు పరిమితి లేదు.

దర్శ సమయాల్లో ఎలాంటి విరామం లేదు.

ప్రత్యేక దర్శనం టికెట్ల వివరాలు: ప్రత్యేక దర్శనం రూ. 20, త్వరిత దర్శనం రూ. 100

ఆలయప్రాంగణంలోని ఉప ఆలయాలు

, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలా త్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం.

ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు లేవు. అన్ని చోట్లా ఉచిత దర్శనమే.

ఆర్జిత సేవలు.. ప్రధానపూజలు

ఆలయంలో.. తెల్లవారుజామున 4.35 గంటల నుంచి 5 గంటల వరకూ ఉచిత సర్వదర్శనం.

ధర్మదర్శనం, అభిషేకం ఉదయం 6.15 నుంచి 11.30 వరకు ఉచితంగా ఉంటుంది.

అన్నపూజ మధ్యాహ్నం 12.15 నుంచి 2 గంటల వరకు.. టికెట్ ధర రూ. 200, రూ. 600.

బిల్వార్చన, శివార్చన మధ్యాహ్నం 2.30 నుంచి 6 వరకు, టికెట్ ధర రూ.600.

ఆకుపూజ రూ. 150, మహాపూజ రూ. 100, పల్లకిసేవ రూ. 200, పెద్దసేవలు రూ. 350.

నిత్యకల్యాణం ఉదయం 10.30 నుంచి 12.30 వరకు.. టికెట్ ధర రూ. 1000.

అన్నపూజల నివేదన: ఉదయం 11.40 నుంచి మధ్యాహ్నం 12.10 వరకు.. టికెట్ ధర రూ. 200

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం మధ్యాహ్నం 1 గంట నుంచి 3 వరకు, టికెట్ ధర రూ. 350

కుంకుమపూజ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు, టికెట్ ధర రూ. 150

మహాలింగార్చన సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు... టికెట్ ధర రూ. 1000

గండదీపార్చన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర రూ. 5

కోడెమొక్కులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర సాధారణం రూ. 100, ప్రత్యేకం రూ. 200

ఆలయంలో పూజలకు ఆన్‌లైన్ సౌకర్యం లేదు.

ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలైన రామాలయం, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలత్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు లేవు. దేవతామూర్తుల పూజలు, టికెట్లు, పల్లకిసేవలు, పెద్దసేవలు, కల్యాణాలు

ఆలయంలో నిర్వహించే పూజలు నిర్వహించే సమయాలు

మధ్యాహ్న పూజ ప్రదోషకాల పూజ నిశికాల పూజఆలయంలో ఇతర పూజలు మాస శివరాత్రికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాలింగార్చన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రదోశపూజ పునర్వసు నక్షత్రం రోజున మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఉప ఆలయాల్లో సదస్యం రేవతి నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఉపాలయంలో సదస్యంప్రత్యేక రోజులు.. విశిష్ట పూజల

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడైె శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర<br>
జయ కపీశ తిహుం లోక ఉజాగర..<br>
రామదూత అతులితబలధామ<br>
అంజనీ పుత్ర పవనసుతనామా..


ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శు భప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి. హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపీడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది.

ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

**కలలో శివుడిని పూజ చేస్తున్నట్టు కనిపిస్తే..**

మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదుమీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.